17. 3. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 280 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

- లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు

3 లో..



# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం



### ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
### 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా

**హైదరాబాద్,మార్చి16 వెలుతురు:** ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని 2 లో..



# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందురు దుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,మార్చి16 వెలుతురు:** శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన 2 లో..

## మార్చి 31 వరకు తెలంగాన అసెంబ్లీ

- 20న సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- బిఎసి సమావేశంలో నిర్ణయం

3 లో..





## క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కార్యాచరణ

- అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్
- నివాసంలో లేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు నోటీసులు
- ఏప్రిల్ 30వరకు గడువు
- అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం
- క్యూర్ పరిధిలో హౌసింగ్ పై మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో కలిసి మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:** హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ ( కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. గౌరవ 3 లో..

## అన్ని రాష్ట్రాల్లోనూ గ్యాస్ నిల్వలు ఉన్నాయి

**న్యూఢిల్లీ,మార్చి16 వెలుతురు:** వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సరఫరా చేస్తామని కేంద్రం స్పష్టం చేసింది. అన్ని రాష్ట్రాల్లో ఎల్పీజీ స్టాక్ ఉందని తెలిపింది. హర్మూజ్ దగ్గర భారత నౌకలన్నీ క్షేమంగానే ఉన్నాయని, శివాలిక్ నౌకలో 48 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉందని కేంద్రం వెల్లడించింది. కాగా, ఖతార్ నుండి లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన 'శివాలిక్' నౌక 2 లో..





## ప్రజలకిచ్చిన హామీలపై స్పష్టత ఏదీ

- ఉద్యోగుల బకాయిలపై ప్రస్తావన లేదే
- గవర్నర్ ప్రసంగంపై బిజెపి పెదవి విరుపు


3 లో..

## గవర్నర్ ప్రసంగంలో పేదలకు భరోసానిచ్చే మార్గనిర్దేశనమేదీ..?

- గవర్నర్ ప్రసంగం అంతా ఒట్టి డొల్ల, సొల్లు పురాణం.
- హామీల అమలు కార్యాచరణ ప్రణాళిక లేని ప్రసంగం.
- బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:** గవర్నర్ ప్రసంగంలో పేదలకు భరోసానిచ్చే మార్గ నిర్దేశం ఎక్కడ ఉందని, గవర్నర్ ప్రసంగం అంతా ఒట్టి డొల్ల, సొల్లు పురాణం లా ఉందని , హామీల అమలు 2 లో..





## ముంద్రా పోర్టుకు చేరుకున్న శివాలిక్

- ఖతార్ నుంచి గ్యాస్‌తో వచ్చిన నౌక
- భారత్‌కు దక్కనున్న భారీ ఊరట

2 లో..

## ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

- గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- అర గంట ముందుగానే లోపలికి అనుమతి
- క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్

10 లో..

అమరావతి,ఫిబ్రవరి 16 **వెలుతురు** : ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం నాడు ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని విద్యా



## గవర్నర్ ప్రసంగం డొల్ల... చిత్తు కాగితంతో సమానం


- కొత్త గవర్నర్‌తో అబద్దాలు చెప్పించిన కాంగ్రెస్
- ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేకుండా చేశారు
- మహిళలకు ఇస్తామన్న 2500 హామీ ఏమయ్యింది
- గవర్నర్ ప్రసంగంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు

2 లో..

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

- అమరజీవి పొట్టి శ్రీరాములు
- నివాళి అర్పించిన డిప్యూటీ సిఎం పవన్

2 లో..



# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

- స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం
- అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి
- 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
- అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**అమరావతి,మార్చి16 వెలుతురు:** అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ 10 లో..



## బెంగాల్ షెడ్యూల్ విడుదల.. కీలక అధికారుల బదిలీ

- డిజిపి, చీఫ్ సెక్రటరీల బదిలికి ఇసి ఆదేశాలు
- ఇసి తీరుపై మండిపడ్డ మమతా బెనర్జీ



**న్యూఢిల్లీ,మార్చి16 వెలుతురు:** పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన గంటల వ్యవధిలోనే కేంద్ర ఎన్నికల 2 లో..

## అన్ని రాష్ట్రాల్లోనూ గ్యాస్ నిల్వలు ఉన్నాయి

సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను పూర్తిగా నిలిపి వేసింది. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు మెల్లమెల్లగా మూతపడుతున్నాయి. హోస్టల్స్ మెనూను పూర్తిగా మార్చేశాయి. కేవలం ఒక కర్రీతో సరిపెడుతున్నాయి. గ్యాస్ కొరత కారణంగా పలు దేవాలయాలు తాత్కాలికంగా ప్రసాదం తయారీని నిలిపివేశాయి. సీఎన్‌జీ బంకుల్లోనూ గ్యాస్ నిల్వలు అడుగంటుతున్నాయి. దీని కారణంగా గ్యాస్‌తో నడిచే వందలాది ఆటోలు నిలిచిపోతున్నాయి. డొమస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగదారులకు కూడా కష్టాలు తప్పటం లేదు. బుకింగ్, డెలివరీ విషయంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారులు గంటల తరబడి క్యూలో వేచి ఉంటున్నారు. యుద్ధ పరిస్థితులకు తోడు.. పండుగ సమయం కావటంతో గ్యాస్ సిలిండర్లకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా జనం గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి సిలిండర్ తీసుకుంటున్నారు.

## ముంద్రా పోర్టుకు చేరుకున్న శివాలిక్

**ముంద్రా,ఫిబ్రవరి 16 వెలుతురు:**

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ భారత్‌కు ఊరటనిచ్చే వార్త అందింది. ఖతార్ నుండి లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన భారీ ట్యాంకర్ 'శివాలిక్', సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరాన్, అమెరికా మధ్య ఘర్షణల కారణంగా ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూసివేత ముప్పు పొంచి ఉంది. ఇరాన్ ఈ మార్గాన్ని అడ్డుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో, గల్ఫ్ దేశాల నుండి భారత్‌కు చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోతుందేమోనన్న ఆందోళన నెలకొంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'శివాలిక్' నౌక సురక్షితంగా ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకోవడం భారత ఇంధన భద్రతకు సానుకూల సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు. శివాలిక్ ఎల్‌పిజి ట్యాంకర్ ఖతార్‌లోని రాస్ లఫ్ఫాన్ నుండి వేల టన్నుల ఎల్‌పీజీని మోసుకొచ్చింది. ఉద్రిక్తతల దృష్ట్యా భారత నావికాదళం గల్ఫ్ ప్రాంతంలో నిఘాను పెంచిన సంగతి తెలిసిందే. భారతీయ నౌకల ప్రయాణాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ భద్రతాపరమైన భరోసా కల్పిస్తోంది. గుజరాత్‌లోని అదానీ ముంద్రా పోర్టులో ఈ గ్యాస్ అన్-లోడింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఇది దేశీయ గ్యాస్ అవసరాలకు ఎంతో కీలకం. ప్రపంచవ్యాప్తంగా రవాణా అయ్యే చమురులో సుమారు 20 శాతం ఈ జలసంధి ద్వారానే సాగుతుంది. ఇరాన్-అమెరికా యుద్ధం వల్ల ఈ మార్గం మూసుకుపోతే అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలు అంతర్జాతీయ షిప్పింగ్ కంపెనీలు ఈ మార్గంలో ప్రయాణాన్ని నిలిపివేయగా, భారత్ మాత్రం తన వ్యూహాత్మక సంబంధాల ద్వారా సరఫరాను కొనసాగిస్తోంది.

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

**అమరావతి, మార్చి16 వెలుతురు:**

తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బెంగాల్ షెడ్యూల్ విడుదల..కీలక అధికారుల బదిలీ

సంఘం చేపట్టిన చర్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర డీజీపీ, చీఫ్ సెక్రటరీ సహా నలుగురు కీలక వ్యక్తులపై ఈసీ వేటు వేసింది. ఆయా పదవుల్లో కొత్తవారిని నియమించాలని ఆదేశిస్తూ బెంగాల్ ప్రభుత్వానికి లేఖ పంపింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తిని ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆ స్థానంలో దుష్యంత్ నరియాలను నియమించింది. మరోవైపు హోం శాఖ కార్యదర్శి జగదీశ్ ప్రసాద్ మీనాపైనా ఈసీ వేటు వేసింది. ఈ పదవిలో ఐఏఎస్ అధికారి సంఘమిత్ర ఘోష్‌ని నియమించింది. ఇక, రాష్ట్ర డీజీపీ పీయూష్ పాండేను తొలగించి సీనియర్ ఐపీఎస్ అధికారి సిధ్ నాథ్ గుప్తాకు ఆ బాధ్యతలు అప్పగించింది. కోల్‌కతా పోలీసు కమిషనర్‌గా ఉన్న సుప్రతిమ్ సర్కార్‌ను తప్పించి.. అజయ్ కుమార్ నంద్‌ను నియమించింది. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధత కోసం చేపట్టిన సమీక్ష అనంతరం వీరిని ఆ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు ఈసీ తమ లేఖలో వెల్లడించింది. తొలగించిన అధికారులను ఎన్నికలు పూర్తయ్యేంతవరకు పోలింగ్ సంబంధిత విధుల్లోకి తీసుకోవద్దని ఈసీ ఆదేశించింది. తమ నిర్ణయాలు తక్షణమే అమలు చేయాలని, దీనిపై ఈ మధ్యాహ్నం లోగా నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించింది.అయితే, ఈసీ చర్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ సోమవారం సాయంత్రం వీధుల్లో ఆందోళన చేపడుతామని వెల్లడించారు. దీంతో ఈ వ్యవహారం కాస్తా రాజకీయ దుమారం రేపుతోంది. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న లెక్కింపు ఉండనుంది. ఇదిలాఉండగా ఓటర్ల జాబితా, సవరణల వంటి విషయాల్లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్‌ల మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్‌ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్‌ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్‌ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ చుట్టూ ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్‌ఆర్‌ఆర్, ఓఆర్‌ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తునా మన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్‌ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం.23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతు న్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

## గవర్నర్ ప్రసంగం డొల్ల... చిత్తు కాగితంతో సమానం

**హైదరాబాద్,మార్చి16 వెలుతురు:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నూతన గవర్నర్ ప్రసంగం లో అబద్దాలు పలికించారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం మొత్తం డొల్ల అని, చిత్తు కాగితంతో సమానమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో ఈ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెప్పించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్కీంల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని,ఉన్నదల్లా కాంగ్రెస్ స్కాముల గురించే ఉందని అన్నారు. గవర్నర్ ప్రసంగంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, 6 గ్యారంటీలు, 420 హామీల పై గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు.మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500 గురించి ప్రస్తావనే తేలేదని ,రెండేళ్ల నుంచి మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు వృద్ధులు , వితంతువులు , వికలాంగుల గురించి ప్రస్తావనే తేలేదని పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా సక్కగా రావడం లేదని రైతులు నిలదీస్తు న్నారని వివరించారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి మేము ఇచ్చామని చెప్పుకుంటున్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ తో అబద్ధం చెప్పించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ముగిసేంత వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపామని వెల్లడించారు. అసెంబ్లీ సాక్షిగా ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ చెప్పిందని, అసెంబ్లీ దేవాలయం లాంటిది, దేవాలయం లాంటి అసెంబ్లీలో అబద్దాలు చెప్పారని ఆరోపించారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో అబద్దాలు చెప్పించారని, అబద్దాలు చెప్పినందుకు గవర్నర్ దేవాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల్లో గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధం చెప్పించిందని ఎమ్మెలేయ పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఆరు గ్యారెంటీల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పేర్కొన్నారు. మొదటి వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా అవుతుంది. ఇచ్చిన హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఉంటుందేమో అనుకున్నాం. కాని ఆ ఊసే లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడో బ్జడెట్ ప్రవేశ పెడుతుందని అన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు. రైతు భరోసా ఇస్తున్నాం. రైతుల అకౌంట్లో పడుతుందో, లేదో నాకు తెలియదని రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడారని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి , తులం బంగారం ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదు. ఒకే ఇంట్లో ఇద్దరికి పింఛన్లు ఇస్తామని చెప్పారు. యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ అంశాలు గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని అన్నారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి యువకులను రెచ్చగొట్టారని ఆరోపించారు.

# గవర్నర్ ప్రసంగంలో పేదలకు భరోసానిచ్చే మార్గనిర్దేశనమేదీ..?

కార్యాచరణ ప్రణాళిక లేకుండా గవర్నర్ ప్రసంగం ఉందని బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఘాటుగా విమర్శలు చేశారు. సోమవారం రోజున మీడియా తో ఆయన మాట్లాడారు.రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి గవర్నర్ ప్రసంగంలో ఎటువంటి దిశానిర్దేశం లేదని, గవర్నర్ చేతనే భ్రమలు, అవాస్తవాలు, అబద్దాలను రాష్ట్ర ప్రభుత్వం చెప్పించిందని ఆయన ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన 420 హామీల్లో రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ల మూడు నెలల కాలంలో ఎన్ని హామీలను అమలు చేసిందో, మిగిలినవి ఎందుకు అమలు చేయలేకపోయిందనే వివరణ గవర్నర్ ప్రసంగంలో ఉంటుందని ప్రజలంతా భావించారు. కానీ, కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయలేక, వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తుందో చెప్పలేక పోయింది. గవర్నర్ ప్రసంగం హామీల ఎగవేతల డిక్లరేషన్ లా ఉంది ఁ సర్కారు సొంత డబ్బానే ... సమస్యల ప్రస్తవనే లేదుగవర్నర్ ప్రసంగం పూర్తిగా బాధ్యతలు విస్మరించింది. ప్రజలను మభ్యపెట్టేలా ఉందే తప్ప హామీలను అమలు చేసేలా లేదు. తెలంగాణ ప్రజలకు భరోసా ఇవ్వడంలో గవర్నర్ ప్రసంగం పూర్తిగా విఫలం. అసెంబ్లీ ఎన్నికలపుడు కాంగ్రెస్ మేనిఫెస్టోలో లెక్కకు మిక్కిలి ఇచ్చిన సంక్షేమ హామీలను ఎలా అమలు చేస్తారనేది కాంగ్రెస్ సర్కార్ చెప్పలేదంటే ... ఈ గవర్నర్ ప్రసంగం ఒకరకంగా హామీల ఎగవేతల డిక్లరేషన్.

సమస్యలు, హామీలు, అప్పులు పేరుకుపోతున్నాయి. వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని చెప్పాల్సిన గవర్నర్ ప్రసంగంలో అలాంటి ఛాయలే కనిపించలేదు. రైతులు, వ్యవసాయకూలీలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డు ఎంప్లాయిస్, ఆర్టీసి సిబ్బంది, ఆటోడ్రైవర్లు ... ఇలా వివిధ వర్గాల వారు రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను ఎలా పరిష్కరిస్తుందా అని, తమకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తుందా అని నిరీక్షిస్తున్నారు. ఈ వర్గాలకు భరోసా కల్పించాల్సిన అంశాలేవీ గవర్నర్ ప్రసంగంలో లేకపోవడం కాంగ్రెస్ సర్కార్ బాధ్యతారాహిత్యం. అప్పులు హిమాలయాలతో పోటీపడుతుండగా, వాటిని గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించకుండా దాచేసింది రాష్ట్ర ప్రభుత్వం.

గవర్నర్ ప్రసంగంలో కుప్పలుగా పేరుకుపోతున్న అప్పులను ప్రస్తావించకపోయినా, రాష్ట్రం అప్పుల్లోకూరుకుపోయిందని, ఆర్థిక సంక్షభం దిశగా వెళ్తోందని ప్రజలందరికీ తెలిసి పోయింది. గోరంత పనులను కొండంతగా చూపే ప్రయత్నం చేసింది కాంగ్రెస్ సర్కార్ గవర్నర్ ప్రసంగం ద్వారా. ప్రజాసమస్యలు ఈ ఏడాదిలో అయినా పరిష్కారం అవుతా యేమో అనే నమ్మకాన్ని గవర్నర్ ప్రసంగం కల్పించలేకపోయింది. రాష్ట్రం ఎదుర్కొంటున్న పలు సమస్యలు రాబోయే కాలంలో పరిష్కారమవుతాయని గవర్నర్ ప్రసంగంద్వారా ప్రజలకు ఆశను, నమ్మకాన్ని, విశ్వాసాన్ని, భరోసాను కల్పించడంలో దారుణంగా విఫలమైంది కాంగ్రెస్ సర్కార్. విజనరీ లేని గవర్నర్ ప్రసంగంతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు

- గవర్నర్ ప్రసంగం అంటే కష్టాల్లో ఉన్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉందని, సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకాన్ని కల్పించాలి. అలాంటి హోప్ క్రియేషన్ కల్పించడంలో గవర్నర్ ప్రసంగం అట్టర్ ఫ్లాప్. ఒట్టి ప్రగల్భాలు తప్ప కార్యాచరణ లేని ఈ గవర్నర్ ప్రసంగంలో అడ్మిన్స్ట్రేటివ్ సోల్ పాలనాపరమైన ఆత్మ లోపించింది. గవర్నర్ ప్రసంగమనేది విజనరీ డాక్యుమెంటులా ఉండాలి. వచ్చే ఏడాది కాలంలో కాంగ్రెస్ సర్కార్ చేపట్టదలుచుకున్న అభివృద్ధి అజెండాను గవర్నర్ ప్రసంగంలో ఆవిష్కరించాలి. కానీ గవర్నర్ ప్రసంగంలో విజనరీ ఛాయలు మచ్చుకైనా కానరాలేదు. రాజ్యాంగ అనివార్యత కోసమే గవర్నర్ ప్రసంగాన్ని రూపొందించారు. తప్ప ఈ గవర్నర్ ప్రసంగ ఉద్దేశ లక్ష్యాలను కాంగ్రెస్ సర్కార్ విస్మరించింది. ఇది ముమ్మాటికీ మొక్కుబడి ప్రసంగం, రాష్ట్రానికి దిశానిర్దేశం చేసే ముఖ్యమైన అంశాలేమీ లేవు. ఇలాంటి ప్రసంగంతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు.గవర్నర్ ప్రసంగమంతా గ్లోబల్ సమ్మిట్ పురాణమే



గవర్నర్ ప్రసంగంలో ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబరులో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ రైజింగ్ 2047కి సంబంధించిన అంశాలే ఉన్నాయి. క్యూర్ , ప్యూర్ , రేర్ వంటి పదాల గారడే ఎక్కువగా ఉంది. విషయం తక్కువ విశేషణం ఎక్కువ. కంటెంట్ తక్కువ క్యాంపెయిన్ ఎక్కువ. పనులు తక్కువ ప్రచారం ఎక్కువ అన్నట్టుగా గవర్నర్ ప్రసంగాన్ని రాసింది ప్రభుత్వం. ఈ స్పీచులో 12 పేజీల వరకు సబ్జెక్టు అంతా గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించిన అంశాలే. అన్ని భమలతో కూడినవే. అరచేతిలో వైకుంఠం, రోజీ పిక్చర్. అసలు రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల ప్రస్తావనే గవర్నర్ ప్రసంగంలో లేదు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న రకం వడ్లకు బోనసువంటి అంశాల్లో ప్రభుత్వం ఎప్పటి మాదిరిగే అబద్దాలను గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచింది. సర్కారు రైతులకు గోరంత ఇచ్చి కొండంత ఇచ్చినట్టుగా చెప్పుకుంటుంది. సాగునీటి రంగంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించింది శూన్యం. చెప్పుకోవడానికి ఏమీ లేదు, అంతా వైఫల్యమే. ఉన్న లోపాలను, వైఫల్యాలను రాష్ట్ర ప్రభుత్వం ఎలా అధిగమిస్తుందనే అంశాన్ని గవర్నర్ ప్రసంగంలో చెప్పలేకపోయింది ప్రభుత్వం.

### రాష్ట్ర ప్రభుత్వ పాలసీలతో ఏం ఒరిగిందో చెప్పలేదు ఎందుకని

గత రెండేళ్లలో కాంగ్రెస్ సర్కారు ఇందిరా మహిళా శక్తి పాలసీ, టూరిజం పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, రైసింగ్ 2047 పాలసీ, హిల్ట్ పాలసీ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఎమ్మెస్ ఎంఈ పాలసీ, లైఫ్ సైన్సెస్ పాలసీ తెచ్చినట్టుగా చెప్పుకుంది. మరి ఈ పాలసీల వల్ల ఈ రాష్ట్ర ప్రజలకు ఏం ఒరిగిందనేది ఎక్కడ చెప్పలేకపోయింది. ఈ పాలసీల వల్ల రాష్ట్రంలోని ఏ వర్గం ప్రజల జీవితాల్లో కూడా ఎలాంటి మార్పు రాలేదు. ఇలాంటి పనికిమాలిన పాలసీలతో ఒరిగిందేమీ లేదు. ఇవి ప్రచార ఆర్భాట పాలసీలే తప్ప ప్రయోజనాల్ని చేకూర్చేవి కావు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగులను భర్తీ చేస్తామని చెప్పారు రెండేళ్లయినా భర్తీ చేయలేదు. అందుకు సంబంధించినటువంటి స్పష్టమైన భరోసా గవర్నర్ ప్రసంగం నిరుద్యోగ యువతకు కల్పించడంలో విఫలమైంది. ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయ్ కి సంబంధించిన బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తామని కూడా ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో చెప్పలేకపోయింది. ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిల ఊసే లేదు. గవర్నమెంట్ ప్రసంగంలో ప్రభుత్వం చెప్పుకున్నట్టుగా ఇది రోడ్ మ్యాప్ డాక్యుమెంట్ కాదు ఇది పూర్తిగా ఫెయిల్యూర్ మాడల్ అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఘాటుగా వ్యాఖ్యానించారు

అసెంబ్లీలో వందే మాతరం గేయం ఆలాపాన సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు వాక్అవుట్ చేయడం సిగ్గుచేటు
భారత జాతీయ గేయానికి, భారతమాత ఆత్మకు జరిగిన ప్రత్యక్ష అవమానమిది
భారత జాతీయ చిహ్నాల పట్ల ఎంఐఎంకు ఎందుకు ఇంత వ్యతిరేకత?
మజ్లిస్ అసలు రంగు ఇప్పుడు తేటతెల్లమైంది
ఎక్స్ వేదికగా ఎంఐఎం తీరును ఎండగట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:**



## గాంధీ భవన్‌లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం డా. రేఖ బోయలపల్లి





**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:**
గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మరియు పలువురు గౌరవనీయ అతిథులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి నెరేళ్ల శారద, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ శ్రీమతి కమలాక్షి రాజన్న గారు, అలాగే మాజీ తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీతా రావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖ బోయలపల్లి మాట్లాడుతూ, ఎర్రబెల్లి స్వర్ణ గారి నాయకత్వంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ మరింత బలపడుతూ రాష్ట్రంలోని మహిళల శక్తివంతమైన స్వరంగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళా సాధికారత, మహిళల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ డా. రేఖ బోయలపల్లి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారికి ఆమె అభినందనలు తెలిపారు.

## సిఏపిఏఫ్ అధికారులపై సుప్రీంకోర్టు తీర్పు మార్చే ప్రయత్నం చేయవద్దు

### - డా. రేఖా బోయలపల్లి



**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:**
కేంద్ర సాయుధ పోలీస్ దళాల (జూఫ్రాఖీ) అధికారుల పక్షంలో గౌరవనీయ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖ బోయలపల్లి స్వాగతించారు. ఈ తీర్పు భారత రాజ్యాంగ వ్యవస్థ బలాన్ని ప్రతిబింబిస్తుందని ఆమె పేర్కొన్నారు. దేశ సార్వభౌమత్వం, అంతర్గత భద్రతను కాపాడడంలో సిఏపిఏఫ్ దళాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె తెలిపారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో పనిచేసే ఈ దళాల అధికారుల హక్కులు, గౌరవం, సేవా నిబద్ధతకు న్యాయం జరగాలని అన్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ పరిరక్షక సంస్థగా సమగ్రంగా పరిశీలించి ఈ తీర్పు ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ తీర్పులను గౌరవించడం ప్రజాస్వామ్యంలో న్యాయపాలనకు (Rule of Law) మూల సూత్రమని తెలిపారు. ఈ నేపథ్యంలో గౌరవనీయ ప్రధాన మంత్రి గారు మరియు కేంద్ర హోం మంత్రి గారిని ఆమె విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పును రద్దు చేయడానికి లేదా దాని ప్రభావాన్ని తగ్గించే విధంగా ఎలాంటి చట్టాన్ని తీసుకురావద్దని కోరారు. భారతదేశ బలం కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు పరస్పరం రాజ్యాంగ పరిమితులను గౌరవిస్తూ పనిచేయడంలోనే ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ సమతుల్యతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. దేశ భద్రత కోసం సేవలందిస్తున్న సిఏపిఏఫ్ సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన నిర్ణయాలు న్యాయం, రాజ్యాంగ విలువలు, సంస్థాగత గౌరవం ఆధారంగా తీసుకోవాలని ఆమె అన్నారు.

## మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

**హైదరాబాద్,మార్చి16 వెలుతురు :**
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# ద్రోణాచార్యుని ధర్మసంకటం.. గురుత్వమా? రాజ్యభక్తియా?

*భారతీయ సంస్కృతిలో గురువు స్థానం అత్యున్నతమైనది. గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః అని గురువును త్రిమూర్తులతో సమానంగా భావిస్తాము. గురువు తన శిష్యులందరి పట్ల సమానంగా వ్యవహరించాలని, పక్షపాతం లేకుండా జ్ఞానాన్ని పంచాలని మన సంప్రదాయం చెబుతుంది. కానీ మహాభారతంలో ద్రోణాచార్యుడు కౌరవుల పక్షాన నిలబడి, తన ప్రియ శిష్యులైన పాండవులకు వ్యతిరేకంగా యుద్ధం చేయడం ఈ సిద్ధాంతానికి విరుద్ధంగా కనిపిస్తుంది. ఈ విషయం శతాబ్దాలుగా చర్చనీయాంశంగా నిలిచింది. అసలు గురువు నిష్పాక్షికత ఎక్కడ పోయింది? ఆయన తీసుకున్న నిర్ణయం వెనుక ఉన్న సామాజిక, రాజకీయ, వ్యక్తిగత కారణాలేమిటి? అనే అంశాలను మనం క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంది.*



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169



ద్రోణాచార్యుడు భరద్వాజ మహర్షి కుమారుడు. అతను అస్త్రశస్త్ర విద్యలలో అద్వితీయమైన ప్రవీణుడు. సాక్షాత్తు పరశురాముని వద్ద శిష్యరికం చేసి సకల దివ్యాస్త్రాలను సంపాదించిన మేధావి. హస్తినాపురంలో కౌరవ పాండవులకు గురువుగా నియమితుడైన తర్వాతి కాలంలో, ఆయన బోధనా పద్ధతి అసాధారణంగా ఉండేది. కేవలం విలువిద్య మాత్రమే కాకుండా, వ్యూహరచనలోనూ ఆయన దిట్ట. అర్జునుడిని లోకంలోనే మేటి విలుకాడుగా తీర్చిదిద్దడం ఆయన గురుత్వానికి పరాకాష్ట.ద్రోణాచార్యుడు తన శిష్యులందరినీ ప్రాణప్రదంగా ప్రేమించేవాడు. అర్జునుడు ఆయనకు అత్యంత ప్రియమైన శిష్యుడు అయినప్పటికీ, భీముని గదా యుద్ధంలో, దుర్యోధనుని గదా కౌశలంలో, నకుల సహదేవుల ఖడ్గ విద్యలో నిష్ణాతులుగా చేయడంలో ఆయన ఎప్పుడూ వెనకాడలేదు. తన కుమారుడైన అశ్వత్థామ కంటే కూడా అర్జునుడి ప్రతిభను ఆయన ఎక్కువగా అభినందించేవారు. ఇక్కడ గురువుగా ఆయన తన బాధ్యతను సమర్థవంతంగానే నిర్వహించారు.కురుక్షేత్ర యుద్ధం అనివార్యమైనప్పుడు ద్రోణాచార్యుడు కౌరవుల పక్షాన నిలబడటం నైతికపరంగా అనేక ప్రశ్నలను లేవనెత్తింది. ధర్మం పాండవుల వైపు ఉందని తెలిసినా, అధర్మపరుడైన దుర్యోధనుడి కొలువులో ఉండి యుద్ధం చేయడం ఒక ఆచార్యుడికి తగునా? ఈ నిర్ణయం వెనుక బలమైన కారణాలు ఉన్నాయి,ద్రోణుడు ఒకప్పుడు తీవ్రమైన పేదరికాన్ని అనుభవించాడు. తన కుమారుడికి పాలు కూడా ఇప్పించలేని స్థితి నుండి, హస్తినాపురం రాజగురువుగా ఆయనకు సకల సౌకర్యాలు లభించాయి. ధృతరాష్ట్రుడు, భీష్ముడు ఆయనను గౌరవించి ఆశ్రయం ఇచ్చారు. ఉప్పు తిన్న ఇంటికి మేలు చేయాలి అనే లోకరీతి ప్రకారం, ఆ ఋణాన్ని తీర్చుకోవడానికి ఆయన కౌరవుల పక్షాన నిలబడాల్సి వచ్చింది. ద్రోణుడు కేవలం గురువు మాత్రమే కాదు, హస్తినాపుర రాజ్యానికి జీతగాడు. రాజ్య రక్షణ కోసం తన ప్రాణాలను పణంగా పెడతానని ఆయన ముందే ప్రతిజ్ఞ చేసి ఉంటారు. రాజు ఆజ్ఞను పాటించడం సైనిక ధర్మం. యుద్ధ సమయంలో తన వ్యక్తిగత అభిప్రాయాల కంటే రాజ్యానికి ఇచ్చిన మాటకే ఆయన ప్రాధాన్యతనిచ్చారు. ద్రోణుడికి తన కుమారుడు అశ్వత్థామ అంటే అమితమైన ప్రేమ. కౌరవుల గెలుపు తన కుమారుడి భవిష్యత్తును సుస్థిరం చేస్తుందని ఆయన అంతరాత్మలో ఎక్కడో ఒక మూల భావించి ఉండవచ్చు. మానవ సహజమైన ఈ బలహీనత ఆయనను అధర్మం వైపు నడిపించింది.ద్రోణుని నిష్పాక్షికతను చర్చించేటప్పుడు ఏకలవ్యుని ప్రస్తావన తప్పనిసరి. నిషాద రాజకుమారుడైన ఏకలవ్యుడు ద్రోణుని విగ్రహాన్ని ప్రతిష్టించుకుని విద్యను నేర్చుకుని అర్జునుడిని మించిపోయాడు. అది తెలిసిన ద్రోణుడు, అర్జునుడికి ఇచ్చిన నిన్నే లోకైక వీరుడిని చేస్తాను అనే మాటను నిలబెట్టుకోవడానికి ఏకలవ్యుని బొటనవేలును గురుదక్షిణగా అడిగాడు. ఇది స్పష్టంగా పక్షపాతమే. సామాజిక వర్గ విభజనను కాపాడటం లేదా తన ప్రియ శిష్యుని ప్రతిష్టను కాపాడటం కోసం ఒక అద్భుతమైన ప్రతిభను ఆయన తొక్కేశారు. ఈ సంఘటన ద్రోణుడిలోని గురువు కంటే రాజకీయ వ్యూహకర్త ను ఎక్కువగా చూపిస్తుంది.మహాభారత కర్త వ్యాసమహర్షి ద్రోణుడి పాత్రను అత్యంత మానవీయంగా చిత్రించారు. ద్రోణుడు కౌరవుల పక్షాన యుద్ధం చేస్తున్నా, ఆయన మనసు ఎప్పుడూ పాండవుల క్షేమాన్నే కోరుకునేది. యుద్ధం ప్రారంభానికి ముందు ధర్మరాజు ద్రోణుడి వద్దకు వచ్చి ఆశీస్సులు కోరినప్పుడు, విజయోస్తు అని దీవించడం ఆయనలోని అసలైన గురువును నిరూపిస్తుంది. యుద్ధంలో కూడా అర్జునుడి గాండీవ ఘోష విన్నప్పుడు ఆయన పులకించిపోయేవారు.

తన శిష్యుడి చేతిలో ఓడిపోవడానికి కూడా ఆయన సిద్ధంగా ఉండేవారు. ఇది ఒక విచిత్రమైన పరిస్థితి శరీరం కౌరవులది, కానీ ఆశీస్సులు పాండవులవి.ద్రోణాచార్యుడి జీవితం ధర్మ సంకటం అనే పదానికి నిలువుటద్దం. ధర్మ సంకటం అంటే ఒక ధర్మాన్ని పాటించడం వల్ల మరొక ధర్మానికి భంగం కలగడం. ఆయన ముందు ఉన్న ఐదు ప్రధాన ధర్మాలు, శిష్యులందరికీ సమానంగా విద్యను అందించడం. తాను ఆశ్రయం పొందిన రాజ్యానికి విధేయుడిగా ఉండటం. తన కుమారుడికి అధికారాన్ని, రక్షణను కల్పించడం. అధర్మం జరుగుతున్నప్పుడు దాన్ని వ్యతిరేకించడం.తనను నమ్మిన దుర్యోధనుడికి అండగా ఉండటం. ద్రోణుడు సత్య ధర్మాన్ని వదిలి, రాజ ధర్మానికి, పితృ ధర్మానికి బానిసయ్యాడు. అందుకే ఆయన గొప్ప గురువైనా, యుద్ధం చివరలో విమర్శలకు గురయ్యాడు. నేటి ఆధునిక కాలంలో కూడా ద్రోణాచార్యుడి వంటి పాత్రలు మనకు కనిపిస్తుంటాయి. ఒక విద్యావేత్త లేదా మేధావి తాను పనిచేసే సంస్థ అధర్మంగా ప్రవర్తిస్తున్నా, తన జీవనోపాధి కోసం మౌనంగా ఉండటం లేదా వారికి మద్దతు ఇవ్వడం మనం చూస్తున్నాం. అలాగే, రాజకీయ నాయకులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రజాస్వామ్య విలువలను పక్కన పెట్టడం కూడా ద్రోణుడి పితృ వాత్సల్యానికి ఆధునిక రూపమే. వృత్తిపరమైన విలువలు (Professional Ethics) మరియు వ్యక్తిగత స్వార్థం (Personal Interest) మధ్య జరిగే ఘర్షణలో నేటి మానవుడు కూడా ద్రోణుడిలాగే తడబడుతున్నాడు. కురుక్షేత్ర యుద్ధం 15వ రోజున ద్రోణుని మరణం సంభవించింది. ధర్మరాజు అశ్వత్థామ హతః కుంజరః అని చెప్పిన అబద్ధం వల్ల ద్రోణుడు శోకసంద్రంలో మునిగిపోయి ఆయుధాలు త్యజించాడు. ఆ సమయంలో ధృష్టద్యుమ్నుడు ఆయన తల నరికి చంపాడు. ద్రోణుడు తలుచుకుంటే ఆ సమయంలో కూడా అందరినీ భస్మం చేయగలడు. కానీ ఆయన ధ్యానంలోకి వెళ్లిపోయాడు. అంటే, అప్పటికే ఆయన తన తప్పులను గుర్తించాడు. అధర్మ పక్షాన నిలబడటం వల్ల కలిగే పతనాన్ని ఆయన మౌనంగా స్వీకరించాడు. ఇది ఆయన చేసిన తప్పులకు ఒక రకమైన ప్రాయశ్చిత్తం అని చెప్పవచ్చు.ద్రోణాచార్యుడు కేవలం ఒక గురువు మాత్రమే కాదు, ఆయన ఒక సంక్లిష్టమైన మానవ ప్రవృత్తికి ప్రతీక. ఆయన నిష్పాక్షికత ఎక్కడ పోయింది అంటే అది ఆయన ఋణ బద్ధతలో, పుత్ర వాత్సల్యంలో మరియు రాజ్య భక్తిలో కలిసిపోయింది.

ఆదర్శవంతమైన గురువు ఎప్పుడూ స్వార్థం లేనివాడిగా ఉండాలి, కానీ ద్రోణుడు తన లౌకిక అవసరాల కోసం ఆదర్శాలను కొంతమేర పక్కన పెట్టాడు. ద్రోణాచార్యుడి కథ మనకు నేర్పే పాఠాలు, ఎంతటి జ్ఞాని అయినా సరే, అధర్మ పక్షాన నిలబడితే పతనం తప్పదు.ఋణం తీర్చుకోవడం ముఖ్యం, కానీ అది ధర్మాన్ని మించి ఉండకూడదు.పక్షపాతం అనేది ఒక గొప్ప వ్యక్తిత్వాన్ని కూడా మలినం చేస్తుంది.పరిస్థితులు మనల్ని ప్రభావితం చేస్తాయి, కానీ అంతిమంగా మనం తీసుకునే నిర్ణయాలే మన చరిత్రను నిర్ణయిస్తాయి.మహాభారతం మనకు నలుపు తెలుపు పాత్రలను చూపదు. అది కేవలం మనుషులను, వారి బలహీనతలను చూపిస్తుంది. ద్రోణాచార్యుడు ఒక గొప్ప గురువు, కానీ సంపూర్ణ నిష్పాక్షికతను పాటించలేకపోయిన ఒక దురదృష్టవంతుడు. ఆయన జీవితం మనకు ఒక హెచ్చరిక, ఒక పాఠం.

## క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కార్యాచరణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలొగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అద్దెకు ఇస్తున్నవారికి, ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నవారికి నోటీసులు జారీ చేయాలని , నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే, జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్ధిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని, ఈ విషయంలో జిహెచ్ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం టవర్లు మొత్తం పూర్తయ్యేవరకూ ఆగకుండా పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. అదేవిధంగా వివిధ కాలనీల్లో ఉన్న వాణిజ్య సముదాయాలను అద్దె ప్రాతిపదకన గాకుండా వేలం పద్ధతిలో వాటిని విక్రయించాలని ఆ విధంగా వచ్చిన డబ్బును అక్కడి సొసైటీ, ప్రభుత్వం పేరిట జాయింట్ అకౌంట్ పేరిట వేయాలన్నారు. అంతేగాక ప్రజా ప్రయోజన కార్యాలయాల కోసం కూడా కొన్నింటిని కేటాయించాలని తెలిపారు. ఈ విషయంలో సహకార శాఖ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, ఎండీ, వీపీ గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

**హైదరాబాద్,మార్చి16 వెలుతురు:**
శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు.

దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలపై స్పష్టత ఏదీ



**హైదరాబాద్,మార్చి16 వెలుతురు:**
గవర్నర్ ప్రసంగంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఎలాంటి ప్రస్తావన లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రైతుల ఇబ్బందులు, ఉద్యోగాల భర్తీ గురించి లేదని, ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించలేదని తెలిపారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... విశ్రాంత ఉద్యోగులు గోస పడుతున్నారని... ఎన్నేళ్లు అయినా వారికి బెనిఫిట్స్ అందడం లేదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన చట్టాలు ఉన్నప్పటికీ వారికి అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. బీసీలను పూర్తిగా మోసం చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. సబ్ ప్లాన్ ముచ్చటే లేదన్నారు. ప్రభుత్వ అప్పులపై స్పష్టత లేదని తెలిపారు. గవర్నర్‌తో ప్రభుత్వం ఏదైనా మాట్లాడించేటప్పుడు ఆలోచించాలని.. అన్నీ అవాస్తవాలు, గందరగోళమైన మాటలు మాట్లాడించారని బీజేపీ ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వం విస్మరించినంత మాత్రాన తాము విడిచిపెట్టమని... తెలంగాణ ప్రజల గొంతుకగా బీజేపీ నిలబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. సెంబ్లీలో తెలంగాణ గేయం తర్వాత వందేమాతరం గేయాన్ని ఆలపించకుండా ఎంఐఎం ఎమ్మెల్యేలు బయటకు వెళ్లడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని అవమానించారని మండిపడ్డారు. ఎంఐఎం ఎమ్మెల్యేల తీరు సిగ్గుచేటన్నారు. వందేమాతరం వినడానికి ఆసక్తి లేకనా? లేక దేశభక్తి లేకపోవడమా అని ప్రశ్నించారు. వందేమాతరం గేయాన్ని అవమానపరిచిన ఎంఐఎం ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

# సంపాదకీయం.. మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం




దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షిల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోట్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి క ట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్లె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుం టున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హార్మూజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హార్మూజ్ జలసంధిని మూసివేస్తు న్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024-25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్లు)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40-45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హార్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేంద్రప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

# ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం

- దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో దాడి
- ఇంధన ట్యాంకర్ వద్ద చెలరేగిన మంటలు



టెహ్రాన్,ఫిబ్రవరి 16( వెలుతురు):

ఇరాన్ తో ఇజ్రాయెల్, అమెరికా యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్.. డ్రోన్ దాడుల ను తీవ్రతరం చేసింది. తన పొరుగుదేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. సోమవారం తెల్లవారుజామున దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో డ్రోన్ దాడులు చేసింది. ఈ సందర్భంగా ఒక డ్రోన్ ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి. దాంతో విమానాశ్రయంలోని అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయాన్ని మూసివేసి నట్లు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు సిబ్బందికి సేఫ్టీ నోటీస్ జారీచేశారు. విమానాల స్టేటస్ తెలుసుకునేందుకు విమానయాన సంస్థలను సంప్రదించాలని ప్రయాణికులకు సూచనచేశారు. అంతేగాక పలు విమానాలను అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ఇంధన ట్యాంక్‌కు అంటుకున్న మంటలను ఆర్పేందుకు దుబాయ్ సివిల్ డిఫెన్స్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమీపంలోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంధన ట్యాంక్‌పై దాడి నేపథ్యంలో ఈ ప్రాంతంలోని కీలకమైన ఇతర మౌలిక సదుపాయాల వద్ద భద్రత పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు.

# దీక్షలో ఉన్న విద్యార్థులకు స్కూలులోకి అనుమతి నిరాకరణ

- మెట్‌పల్లిలో స్కూల్ వద్ద హనుమాన్ దీక్షాపరుల ఆందోళన

జగిత్యాల,మార్చి16( వెలుతురు):

జిల్లాలోని మెట్ పల్లి పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికంగా ఉన్న నిఖిల్ భారత్ స్కూల్ వద్ద హనుమాన్ దీక్షలో ఉన్న విద్యార్థులను పాఠశాలలోకి అనుమతించకపోవడంతో వివాదం చెలరేగింది. అందిన సమాచారం మేరకు.. హనుమాన్ మాలలో ఉన్న ఐదుగురు విద్యార్థులు దీక్షా వస్త్రాలు ధరించి పాఠశాలకు వచ్చారు. అయితే స్కూల్ యాజమాన్యం నియమ నిబంధనలను కారణంగా చూపిస్తూ వారికి పాఠశాలలోకి ప్రవేశం ఇవ్వలేదు. దీక్షా వస్త్రాలు ధరించి రావడం పాఠశాల నిబంధనలకు విరుద్ధమని యాజమాన్యం పేర్కొన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులను అడ్డుకోవడంపై హనుమాన్ దీక్షలో ఉన్న భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల యాజమాన్యం చర్యలను నిరసిస్తూ స్కూల్ ముందు హనుమాన్ స్వాములు ధర్నాకు దిగారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బైఠాయించారు. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే పరిసర ప్రాంతాల నుంచి కూడా హనుమాన్ దీక్షా స్వాములు పెద్ద సంఖ్యలో స్కూల్ వద్దకు చేరుకుంటున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# తెలంగాణలో వామపక్షాలకు ఆత్మపరిశీలన అవసరమా..?



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

*తెలంగాణ రాజకీయ చరిత్రలో కమ్యూనిస్టు ఉద్యమాలకు ఒక ప్రత్యేకమైన స్థానముంది. ఈ భూమి రైతాంగ పోరాటాలకు, కార్మిక ఉద్యమాలకు, సామాజిక సమానత్వం కోసం జరిగిన అనేక సంగ్రామాలకు సాక్ష్యంగా నిలిచింది. నిజాం పాలన కాలంలో భూస్వామ్య వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ప్రారంభమైన వామపక్ష రాజకీయ ధోరణి ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపింది. సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, శ్రమజీవుల హక్కులు అనే విలువలతో కమ్యూనిస్టు ఉద్యమాలు తెలంగాణ సమాజంలో ఒక విశ్వసనీయతను సంపాదించాయి. ఆ చరిత్రలో భాగంగానే కమ్యూనిస్టు పార్టీలు, ముఖ్యంగా Communist Party of India (Marxist) రాష్ట్ర రాజకీయాల్లో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందాయి.*

*అయితే కాలక్రమేణా రాజకీయ పరిస్థితులు మారాయి. ఒకప్పుడు సమాజంలోని శ్రమజీవుల, రైతాంగం, కార్మిక వర్గాల హక్కుల కోసం పోరాడిన పార్టీలు ఇప్పుడు అంతర్గత విభేదాలు, గ్రూపిజం, క్రమశిక్షణా ఉల్లంఘనలు, కులతత్వ ఆరోపణల వంటి వివాదాలతో వార్తల్లో నిలుస్తున్నాయి. ముఖ్యంగా మాజీ రాష్ట్ర కార్యదర్శి, తమ్మినేని వీరభద్రం పై కేంద్ర కమిటీ అభిశంసన చర్య తీసుకోవడం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. ఒకప్పుడు ఉద్యమాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన పార్టీ ఇప్పుడు తన అంతర్గత రాజకీయాలతోనే చర్చనీయాంశంగా మారడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు కమ్యూనిస్టు పార్టీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కొనసాగాలని అభిప్రాయపడ్డాయి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజకీయ వాస్తవాలు పూర్తిగా మారిపోయాయి. కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమాజంలోని వివిధ వర్గాల ఆకాంక్షలు, అసమానతలు, అభివృద్ధి అవసరాలు కొత్త రూపంలో ముందుకు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో సామాజిక న్యాయం అనే అంశం రాజకీయ అజెండాగా మారడం సహజమే. అయితే ఆ మార్పు పార్టీ అంతర్గత చర్చల ఫలితమా లేక నాయకత్వ వ్యక్తిగత ఆలోచనల ప్రభావమా అనే ప్రశ్న కూడా సహజంగానే ముందుకు వస్తోంది.

తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమ్మినేని వీరభద్రం "బీసీలు, ఎంబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, అగ్రవర్ణాల పేదలు" అనే విస్తృత సామాజిక కూటమి భావనను ముందుకు తెచ్చారు. ఇది ఒక రాజకీయ వ్యూహమా? లేక వామపక్ష సిద్ధాంతాలకు భిన్నమైన మార్పా? అనే చర్చ కూడా అదే సమయంలో ప్రారంభమైంది. భారతీయ సమాజం కుల నిర్మాణంపై ఆధారపడి ఉన్నదనే వాస్తవాన్ని ఎవరూ పూర్తిగా ఖండించలేరు. కులవివక్ష, సామాజిక అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కుల సమస్యలపై మాట్లాడకపోవడం వాస్తవానికి సమస్యను నిర్లక్ష్యం చేయడమే అవుతుందా అనే ప్రశ్న కూడా లేవనెత్తబడుతోంది.

కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రకారం కులం, మతం వంటి విభజనల్ని అధిగమించి వర్గ చైతన్యాన్ని పెంపొందించడం ముఖ్య లక్ష్యం. "కార్మికులారా ఐక్యం కండి" అనే పిలుపు అదే సిద్ధాంతానికి ప్రతీక. అయితే భారతదేశం వంటి దేశంలో కుల నిర్మాణం సామాజిక వాస్తవం కావడంతో, ఆ సమస్యను పక్కన పెట్టి కేవలం వర్గ రాజకీయాలనే మాట్లాడటం సాధ్యమా అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అందుకే కొందరు విశ్లేషకులు తమ్మినేని వీరభద్రం తీసుకున్న దారిని "సామాజిక వాస్తవాన్ని అంగీకరించిన రాజకీయ ప్రయోగం"గా చూస్తే, మరికొందరు దానిని "కులతత్వ రాజకీయాల వైపు మళ్లిన ధోరణి"గా విమర్శిస్తున్నారు.

తమ్మినేని వీరభద్రం చేపట్టిన మహాజన పాదయాత్ర ఈ చర్చలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. దాదాపు నాలుగు వేల కిలోమీటర్లకు పైగా సాగిన ఈ యాత్రలో బీసీ బడ్జెట్ పెంపు, ఎంబీసీలకు సబ్‌ప్లాన్, దళితులపై దాడుల నిరసన, మహిళల సమస్యలు, ఆర్టీసీ కార్మికుల పోరాటాలు వంటి అనేక అంశాలను ప్రస్తావించారు. సమాజంలోని విభిన్న వర్గాలతో సంభాషణ జరిపే ప్రయత్నం చేశారు. ఇది వామపక్ష రాజకీయాల్లో కొత్త తరహా వ్యూహంగా కొందరు భావించారు.

అదేవిధంగా వనస్థలిపురంలో నిర్వహించిన టీమాస్ సదస్సు కూడా ఒక ప్రత్యేక రాజకీయ ప్రయోగంగా నిలిచింది. వందకు పైగా కుల సంఘాల ప్రతినిధులు ఒకే వేదికపై సమావేశం కావడం సాధారణ రాజకీయ సంఘటన కాదు. ఆ సమావేశంలో సీతారాం ఏచూరి, ప్రకాశం అంబేద్కర్ ,గద్దర్, విమలక్క,కాకి మాధవరావు, కంచె ఐలయ్య వంటి ప్రముఖులు పాల్గొనడం కూడా గమనార్హం. ఈ సదస్సు ద్వారా విభిన్న సామాజిక వర్గాలను ఒక రాజకీయ వేదికపైకి తీసుకురావాలనే ప్రయత్నం కనిపించింది.

ఇలాంటి ప్రయత్నాల నేపథ్యంలోనే 2018లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఏర్పాటు జరిగింది. వామపక్ష పార్టీలు, బూర్జువ పార్టీలు ,బహుజన సంఘాలు, మైనార్టీ ప్రతినిధులు కలిసి ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను నిర్మించాలనే ఆలోచనతో ఈ ఫ్రంట్ ఏర్పడింది. ఎన్నికల పరంగా అది పెద్ద విజయాన్ని సాధించకపోయినా, సామాజిక చర్చను విస్తరించడంలో మాత్రం కొంత మేర ప్రభావం చూపింది. అయితే పార్టీ అంతర్గతంగా ఈ వ్యూహంపై ఏకాభిప్రాయం ఉందా అనే ప్రశ్న మాత్రం ఇంకా స్పష్టత పొందలేదు. ఇక రెండు వర్గాలుగా చీలిపోయింది. తమ్మినేని ప్రతిపాదించిన పేరుకు జాతీయ నాయకత్వం భిన్న అభిప్రాయం వ్యక్తం చేయడం, ఓటింగ్ నిర్వహించడం వంటి పరిణామాలు కమ్యూనిస్టు పార్టీల సంప్రదాయ విధానానికి భిన్నంగా కనిపించాయి. సాధారణంగా ఈ పార్టీల్లో ఏకాభిప్రాయం ద్వారా నిర్ణయాలు తీసుకోవడం సాంప్రదాయం. కానీ ఎన్నికల ద్వారా నాయకత్వాన్ని నిర్ణయించడం ప్రజాస్వామ్య పద్ధతే కాదా అనే వాదన కూడా వినిపించింది.

కేంద్ర కమిటీ జారీ చేసిన అభిశంసన లేఖలో గ్రూపిజం, క్యాస్టిజం, జాతీయ నాయకత్వ నిర్ణయాలను ధిక్కరించడం వంటి ఆరోపణలు ఉన్నట్లు సమాచారం.




భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ కూడా ఈ రోజున భారత రాజ్యాంగాన్ని కాపాడాలి సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధితో పార్లమెంట్లో రాహుల్ గాంధీ మాట్లాడుతున్న విషయాన్ని కమ్యూనిస్టు పార్టీలు గమనిస్తే లేవా... ఇండియాకూటమిలో భాగస్వామ్యం కమ్యూనిస్టు పార్టీలో సామాజిక న్యాయాన్ని కోరుకోవడం లేదా.. అనే ప్రశ్నలు తెలంగాణ సమాజంతో పాటు భారతదేశంలో అత్యధిక వర్గాలకు రాజ్యాధికారం దక్కని కులాలకు ఎందుకు రాజ్యాధికారం, కల్పించలేకపోతున్నాయనేది ఆ వర్గాలు అడుగుతున్నాను ప్రశ్నలు దానికి సమాధానం గా కమ్యూనిస్టు పార్టీలు చెప్పగలవా... కులరహిత సమాజం పోరాడాలన్న కమ్యూనిస్టులే, కమ్యూనిస్టు పార్టీల్లో ఉండి రెడ్డి వెలమ కమ్మ కాపు అని పిలుచుకోవడం లేదా అని ప్రజలు మేధావులు రచయితలు అడుగుతున్నారు. కమ్యూనిస్టు పార్టీల్లో పనిచేసే నాయకులకు (తోకలు) లేవా... ఇవన్నీ అడుగుతున్న ప్రజలకు జవాబు చెప్పగలరా.. వామపక్ష పార్టీలు ప్రజలకి ఏం సమాధానం చెబుతారు. ఇక 2025లో సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర మహాసభల సమయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. రాష్ట్ర కార్యదర్శి ఎన్నికల విషయంలో పార్టీ నాయకత్వం అయితే ఒక నాయకుడు బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడితే, ఎంబీసీలకు ప్రత్యేక ప్రణాళిక డిమాండ్ చేస్తే, దళితులపై దాడులను ఖండిస్తే అది కులతత్వమా లేక సామాజిక న్యాయం పట్ల కట్టుబాటా అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం అవసరం.

కమ్యూనిస్టు పార్టీల చరిత్రను పరిశీలిస్తే అంతర్గత విభేదాలు కొత్తవి కావు. స్వాతంత్ర్యం తర్వాత అనేక సిద్ధాంత భేదాలు, వ్యూహాత్మక తేడాలు, వ్యక్తిగత విభేదాలు కలిసి వామపక్ష ఉద్యమాల్లో విభజనలకు దారితీశాయి. ఒకప్పుడు పశ్చిమ బెంగాల్, త్రిపుర, కేరళ రాష్ట్రాల్లో బలంగా ఉన్న వామపక్షాలు ఇప్పుడు ప్రధానంగా కేరళకే పరిమితమయ్యాయి. ప్రస్తుతం కేరళలో మాత్రమే సిపిఎం ఆధ్వర్యంలోని వామపక్ష ప్రభుత్వం కొనసాగుతోంది.

"కార్మికులారా ఐక్యం కండి" అని పిలుపునిచ్చే పార్టీలు తమ అంతర్గత విభేదాలను అధిగమించలేకపోతే కార్యకర్తల్లో నిరుత్సాహం కలగడం సహజం. ఉద్యమాల్లో పాల్గొనే కార్యకర్తలు పోలీసు కేసులు, అరెస్టులు భయపడకపోయినా నాయకుల మధ్య జరిగే గ్రూపిజం వారిని నిరాశకు గురిచేస్తుంది. ఎన్నో సంవత్సరాలు పార్టీ కోసం పనిచేసిన నాయకులను చిన్న కారణాలతో పక్కనబెట్టడం జరిగితే అది క్రమశిక్షణ పేరుతో న్యాయబద్ధమా లేక అంతర్గత రాజకీయాల ఫలితమా అనే ప్రశ్న కూడా తలెత్తుతుంది. తమ్మినేని వీరభద్రం చేసిన ఉద్యమాలు కూడా ఈ నేపథ్యంలో చర్చకు వస్తున్నాయి. సామాజిక న్యాయం జరగని వర్గాలతో పాటు బీసీ బడ్జెట్ పెంపు కోసం ఒత్తిడి తేవడం, ఎంబీసీలకు ప్రత్యేక ప్రణాళిక డిమాండ్ చేయడం, దళితులపై దాడుల సమయంలో ముందుండి పోరాటం చేయడం, మహిళల సమస్యలపై స్పందించడం వంటి అంశాలు ఆయన రాజకీయ జీవితంలో ముఖ్యమైన భాగంగా నిలిచాయి. ఖమ్మం జిల్లాలో దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం నిర్వహించిన మహాప్రస్థానం పాదయాత్ర కూడా అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది.

పార్టీ అంతర్గతంగా చోటుచేసుకున్న సంఘటనలపై ఆయనకు ఛార్జిషీట్ జారీ చేయబడినప్పుడు తన తప్పులను సరిదిద్దుకుంటానని చెప్పినట్లు సమాచారం. అయినప్పటికీ తరువాత పరిస్థితులు మారలేదని భావించి చివరకు కేంద్ర నాయకత్వం అభిశంసన చర్య తీసుకున్నట్లు వార్తా కథనాల్లో తెలుస్తోంది. అయితే ఆయన వయస్సు, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుంటే ఈ చర్య అవసరమా అనే ప్రశ్న కూడా కొందరు నాయకులు లేవనెత్తుతున్నారు.

కమ్యూనిస్టు పార్టీల్లో కేంద్రీకృత ప్రజాస్వామ్యం అనే వ్యవస్థను చాలా కట్టుదిట్టంగా అమలు చేస్తారు. అంటే చర్చలు స్వేచ్ఛగా జరగవచ్చు కానీ ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ దానిని అనుసరించాలి. ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి పెద్ద నాయకుడైనా చర్యలకు గురవుతాడు. తమ్మినేని విషయంలో కూడా ఇదే విధానం అమలైందని పార్టీ కొన్ని వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడీ పరిణామం ఒక పెద్ద ప్రశ్నను ముందుకు తెస్తోంది. కమ్యూనిస్టు పార్టీలు తమ అంతర్గత విభేదాలను అధిగమించి నిజమైన సామాజిక న్యాయం కోసం ఐక్యంగా నిలబడగలవా? లేక గ్రూపిజం, క్యాస్టిజం ఆరోపణలతోనే బలహీనపడతాయా? తెలంగాణలో జరిగిన ఈ సంఘటన కేవలం ఒక నాయకుడి వ్యక్తిగత రాజకీయ ప్రయాణం గురించి మాత్రమే కాదు. ఇది వామపక్ష రాజకీయాల భవిష్యత్తు గురించి కూడా ఒక సంకేతం ఇస్తోంది. సిద్ధాంతం, క్రమశిక్షణ, అంతర్గత ప్రజాస్వామ్యం ఈ మూడు అంశాలు సమతుల్యంగా నడిచినప్పుడే ఒక రాజకీయ పార్టీ బలంగా నిలుస్తుంది. వాటిలో ఏదో ఒకటి మిగతావాటిపై అధిక ప్రభావం చూపితే పార్టీ బలహీనపడే ప్రమాదం ఉంటుంది. తమ్మినేని వీరభద్రం విషయంలో పార్టీ తీసుకున్న నిర్ణయం చరిత్రలో ఎలా నిలుస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అయితే ఈ సంఘటన కమ్యూనిస్టు పార్టీలకు ఒక ముఖ్యమైన ఆత్మపరిశీలన చేసే అవకాశం మాత్రం ఖచ్చితంగా కల్పించింది.

సామాజిక న్యాయం అనే లక్ష్యం వామపక్ష రాజకీయాల మూలాధారం. అదే సమయంలో కులతత్వ రాజకీయాల ప్రమాదాన్ని కూడా అవగాహన చేసుకోవాలి. ఈ రెండింటి మధ్య సమతుల్యతను సాధించడం నాయకత్వానికి ఒక పెద్ద సవాలు. తెలంగాణలో జరుగుతున్న ఈ చర్చ ఆ దిశగా ఒక కొత్త ఆలోచనకు దారి తీస్తుందేమో చూడాలి.

## Arrive Alive ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం

- వి హనుమంతరావు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం
- ద్విచక్ర వాహనదారుల భద్రతకు హెల్మెట్ తప్పనిసరి



**బషీర్ బాగ్ వెలుతురు 16 మార్చి :**
ఉస్మానియా యూనివర్సిటీ గేటు వద్ద సొంత నిధులతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి వి. హనుమంతరావు 300 హెల్మెట్లను పంపిణీ చేశారు రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడుకోవడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీ. హనుమంతరావు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తమ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదు విద్యానగర్ ఉస్మానియా విశ్వవిద్యాలయ క్యాంపస్ చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు కారణంగా ప్రాణనష్టం జరుగుతుందని, హెల్మెట్ వాడకం ద్వారా ఆ ప్రమాదాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ వర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, నారాయణస్వామి, గరిగంటీ శ్రీదేవి రమేష్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, శ్రీధర్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, అనిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి నివాసితులకు న్యాయం చేయండి

- మహిళ బాధితుల ఆందోళన



**బషీర్బాగ్ వెలుతురు 16 మార్చి :**
హైడ్రా అధికారులు తమ పట్ల దురుసుగా ప్రవర్తించి , ఆ వీడియోలను సోషల్ మీడియాలో హైడ్రా అఫిషల్ పేజ్ లో పోస్ట్ చేశారని ప్రణవ్ ఆంటిలియా విల్లాస్ నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. బాచూపల్లిలోని ప్రణవ్ ఆంటిలియా విల్లాల్లో ప్రహరీ గోడ కూల్చివేత ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జారీ చేసిన ఆర్డర్స్ ను బాధిత మహిళలు తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... హైడ్రా అధికారుల తీరు వల్ల మహిళలమైన తమపై సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ అవుతుందన్నారు. తాము ప్రహరీ గోడ కూల్చివేతకు వ్యతిరేకం కాదని... అక్కడ ఉన్న జనరేటర్లు, ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు సమయం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. తాను ఎంత బ్రతిమలాడిన పోలీసులు , హైడ్రా అధికారులు బలవంతంగా వాటిని ధ్వంసం చేశారని వాపోయారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం తమకు జీవన హక్కు, గౌరవం మరియు గోప్యత హక్కులు ఉల్లంఘించబడినట్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీతో పాటు విల్లాల లోపల వీధి దీపాలను పునరుద్ధరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్కు హెచ్చార్సీ ఆదేశాలు జారీ చేసిందని వారు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై ఏప్రిల్ 7లోగా నివేదిక సమర్పించాలని కమిషన్ చైర్పర్సన్ జస్టిస్ షామీమ్ అక్తర్ ఆదేశించారు.

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రంగాపూర్ గ్రామానికి 25 లక్షల నిధులు మంజూరు

- రంగాపూర్ గ్రామా అభివృద్ధి కోసం 25లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కారంటోత్ కోటి రాథోడ్



**మంచాల వెలుతురు మార్చి 16:**
మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కారంటోత్ కోటిరాథోడ్ మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి అనిఅన్నారు ఇబ్రహీంపట్నంనియోజకవర్గం లో ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన ఏమిటో చూపిస్తూ ప్రతి గ్రా మాన్ని పర్యటిస్తూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నాడు అన్నారు ఎవ్వరికి ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం చేసే గొప్ప ఎమ్మెల్యే మల్ రెడ్డి రం గాపూర్ గ్రామ మౌలిక వసతుల సదుపాయాల అభివృద్ధి కోసం 25లక్షలు మంజూరు చేసిన ఎ మ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యేగారి సహకారంతో రంగాపూర్ గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాను అనిఅన్నారు

## ఆరుట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక మండలి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సిబ్బందికి పారిశుధ్య కిట్లు పంపిణీ

- ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి
- అరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్



**మంచాల వెలుతురు మార్చి 16:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్ర జాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరుట్ల గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తు న్న గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించి వారికి పారిశుధ్య కిట్లుపంపిణీ చేసిన గ్రామ సర్పం చ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబం శుభ్రంగా ఉంచుకోవాలి ప్రతిఒక్కరు పాటించాలి ఇంటి ముందు ఎ లాంటి చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి అన్నారు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేశ్ వార్డు సభ్యులు పున్నంరాము లాలగారి మనెమ్మప్రజా గళం దామెర భూపాల్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుజరిగింది

# స్త్రీల సాధికారతకు స్వయం ఉపాధి మార్గం

- రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్
- ఖమ్మంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ





**ఖమ్మం, వెలుతురు మార్చి 16:**
స్త్రీలు సాధికారత సాధించి స్వయం ఉపాధితో తమ కాళ్ల మీద తాము నిలబడటం సమాజానికి ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం పట్టణంలోని యూపిహెచ్ కాలనీలో 'సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్' (సిడిఏ) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ జీవితాలను మరింత స్థిరంగా మార్చుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచన ఉందని తుమ్మల యుగంధర్ తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలను సిడిఏ సంస్థ ముందుగా చేపట్టడం అభినందనీయమని నిర్వాహకులు సిడిఏ కార్యదర్శి రెవరెండ్ ఎనోష్ కుమార్ ను అభినందించారు. సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలకు తమ వంతు సహకారం అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ఎటువంటి సహాయం కావాలన్నా తమవంతు సహకారం తప్పకుండా అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్ల సహాయంతో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు ఆదారం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మరింత విస్తరించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిఏ కార్యదర్శి ఎనోష్ కుమార్, క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్, టీఎన్జీవో గెజిటెడ్ ఖమ్మం టౌన్ అధ్యక్షులు ఇంజం కృష్ణార్జునరావు, కర్లకుంట దావీదు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి

**బషీర్బాగ్ వెలుతురు 16 మార్చి :**
ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ (AIVF) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కామాక్షిపురం కమిటీ హాల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉమెన్ వింగ్ రామంతపూర్ డివిజన్ అధ్యక్షురాలు మరియు తెలంగాణ రాష్ట్ర ఉమెన్ వింగ్ ఉపాధ్యక్షురాలు నమ్మోజు నాగలక్ష్మి గారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహించగా, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి ఆయమ్మలు, ఆశా వర్కర్లు, మరియు ఆర్పీలను వారి సేవలను గుర్తించి ఏఐవిఎఫ్ మహిళా టీము వీరందరికీ సేవలను గుర్తించి సన్మానించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని చిన్నారి భరతనాట్య ప్రదర్శనతో ప్రారంభించారు. ముఖ్య అతిథులు మరియు మహిళలందరూ కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కేకును కట్ చేయడం జరిగింది ఈ కేకును మహిళలందరికీ పంచడం జరిగింది ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో రావడం జరిగింది ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి శ్రీవాణి గారు రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, శ్రీమతి ఆకారపు శరణ్య గారు, శ్రీమతి గడ్డం భవాని గారు, రామ్ రెడ్డి నగర్ అధ్యక్షుడు మరియు బీజేపీ సీనియర్ నాయకుడు వెంకన్న గారు, సురేష్ రెడ్డి గారు (జనసేన రాష్ట్ర నాయకులు), ఏఐవిఎఫ్ జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ విశ్వకర్మ గారు, అంబర్పేట్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు మరియు తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే స్వాతి గారు, మరియు శ్రీమతి కె. రేఖ గారు అంబర్పేట్ డివిజన్ ఉపాధ్యక్షులు హాజరయ్యారు. అలాగే శ్రీమతి ఎన్ నాగలక్ష్మి గారు మాట్లాడుతూ రామంతపూర్ డివిజన్లో మహిళల కోసం మహిళా కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రకృతిని కాపాడే దిశగా అందరూ కలిసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కూడా ఆమె పిలుపునిచ్చారు. ఏఐవిఎఫ్ గత 7 సంవత్సరాల నుండి మహిళలను ప్రోత్సహిస్తూ వారికి చట్టసభల్లో మంచి గౌరవం దక్కాలని ఉద్దేశంతో ఏఐవిఎఫ్ పనిచేస్తుంది, అలాగే విశ్వకర్మ మహిళలు అన్ని రంగాల్లో సాధించాలని జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో ఏఐవిఎఫ్ పనిచేస్తుంది వచ్చిన అతిథులందరికీ మహిళలకు పూల మొక్కలతో శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీమతి అవంతి (రామంతపూర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు మరియు తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ), ఎస్. సునీత (తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి), జి. మాధవి (తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ సభ్యురాలు), ఉప్పల్ డివిజన్ అధ్యక్షురాలు కె. విజయలక్ష్మి, నోమేశ్వరి గారికి, వి సరిత గారికి, కే విజయలక్ష్మి గారికి, వి సంగీత గారికి, ఎం రమ, కే రత్నమాల గారికి, వరలక్ష్మి గారికి, తదితర రామంతపూర్ డివిజన్ కాలనీ మహిళలు మరియు AIVF సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోని విద్యారంగానికి కనీసం 15% బడ్జెట్ కేటాయించాలి

- 2026-27 విద్య సంవత్సరంలో మండలానికి ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి
- ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్



**శంకర్ పల్లి వెలుతురు మార్చి 16 :**
రాష్ట్రంలోని విద్యారంగానికి కనీసం 15% బడ్జెట్ కేటాయించాలి అని ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు విద్యార్థుల సమస్యలపై ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రాబోయే మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 15 శాతం బడ్జెట్ కేటాయించాలని, చేయని యడల విద్య శాఖకి బాధ్యత వహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒక రాష్ట్ర అభివృద్ధి విద్యపై ఆధారపడి ఉంటుందని, విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. అందువల్ల వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో మౌలిక సదుపాయాలు లేవు. అద్దె భవనాలల్లో నడిపే హాస్టల్స్ స్థానంలో సొంత భావనలు వచ్చేలా,కనీసం మండలానికి ఒక డిగ్రీ కళాశాల 2026-27 అకాడమీక్లో ఏర్పాటు చేసేలా విద్యాధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్లను విడుదల చేయడంతో పాటు విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విద్యార్థి ఉద్యమాలు చేపడతామని నాని భానుప్రసాద్ హెచ్చరించారు.

## ఆరుట్ల గ్రామం శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో శివ స్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- గౌడ సంఘం పెద్దల సహకారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తాం
- శివ స్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి



**మంచాల వెలుతురు మార్చి 16:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో శివస్వాముల గు రుస్వామి లొంగరీయాదగిరి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఈసోమవారం రోజు సుంకరి రఘునాథ్ గౌడ్ సహకారంతో అన్నదాన కార్యక్రమంఏర్పాటు చేశా రు ఈసందర్భంగా శివస్వాముల గురుస్వామి లొంగరియాదగిరి మాట్లాడుతూ గౌడ సంఘ పెద్ద ల సహకారంతో గత సోమవారం రోజు మొదలుపెట్టిన అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసా గిస్తాంఅని అన్నారు దాతలసహకారంతో రాబోయే రోజుల్లో పెద్దఎత్తున అన్నదానకార్యక్రమం నిర్వహిస్తాం అనిఅన్నారు ఈసోమవారంనావెంట ఉండి వంటలు చేయడానికి వచ్చిన భక్తులకు వడ్డించడానికి సహకరించిన శివ భక్తుడు బోద్రమోనిఅంజయ్య ముదిరాజ్ పాశం చిత్తుగౌడ్ రెం డు వారాలు అన్నదానానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్ర మంలో అయ్యప్ప స్వాముల గురుస్వామి లొంగరిదాసు గౌడ సంఘం పెద్దలు అంతటి రాజు గౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ పాండాలరాములు గౌడ్ మద్ది భాష గడ్డంభాస్కర్ గౌడ్ అం తటి దశరథ గౌడ్ గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు

## గోల్నాక డివిజన్లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**బషీర్బాగ్ వెలుతురు 16 మార్చి :**
అంబర్పేట్ నియోజకవర్గం గోల్నాక్ డివిజన్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యండి అబ్బు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న అంబర్పేట్ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ మరియు మాజీ కార్పొరేటర్ శ్రీమతి పద్మా వెంకట్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 114 దరఖాస్తులు

- అదనపు కలెక్టర్ లోకల్ బాడి మధుమోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 16**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్లోని 25వ నంబర్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ మధుమోహన్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన దరఖాస్తుదారుల నుండి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 114 వచ్చాయని , అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సీఈఓ చందర్, ఏ ఓ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురం గ్రామంలో సిసి రోడ్ల పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**గుండాల మార్చి 16.(వెలుతురు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో సోమవారం రోజున జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 20 లక్షల సిసి రోడ్ల పనులను ప్రారంభించినా సర్పంచ్ కాలి పద్మ వెంకన్న సిసి రోడ్లను ప్రారంభం చేసి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామపంచాయతీ మెంబర్లతో కలసి గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసి ఇంకా నిధులు గ్రామానికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెపాక నరేష్, వార్డు మెంబర్లు చిలుకూరి మురళీమోహన్, జోగు కిష్టయ్య, పాచిల్ల శ్రీను, మలిపెద్ది సుమతి, బెంజరి లలిత, శివరాత్రి లలిత, పాలడుగు పోచమ్మ, గ్రామస్తులు బోరం వెంకట్ రెడ్డి, మచ్చ ప్రభాకర్ రెడ్డి, మచ్చ మల్లారెడ్డి, మలిపెద్ది రామ్ దయాకర్ రెడ్డి, వల్లందాస్ ప్రభాకర్, మలిపెద్ది రాజు, మల్లిపెద్ది వేణు, ఆడెపు రాజు పాల్గొన్నారు.

# సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకాలు తప్పనిసరి

**- 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 16:** మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ (సర్వైకల్) క్యాన్సర్ కేసులను నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని బిలాల్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవీన్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి ఎన్. నరసింహ కోహీర్ మండల ప్రజలకు సూచించారు. సోమవారం కోహీర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న హెచ్‌పీవీ టీకా శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల్లో నమోదవుతున్న క్యాన్సర్ కేసుల్లో గర్భాశయ క్యాన్సర్ కేసులు అధికంగా ఉన్నాయని తెలిపారు. ఈ వ్యాధి ప్రధానంగా హెచ్‌పీవీ వైరస్ కారణంగా వస్తుందని, ముందస్తు జాగ్రత్తగా బాలికలకు హెచ్‌పీవీ టీకా వేయించడం ద్వారా ఈ వ్యాధి ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని 14 సంవత్సరాలు నిండిన బాలికలకు ఈ టీకాను ఉచితంగా అందిస్తున్నదని చెప్పారు. ముఖ్యంగా మార్చి 2011 నుండి మార్చి 2012 మధ్యకాలంలో జన్మించిన బాలికలకు ఈ టీకా అందజేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలను సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకువచ్చి తప్పనిసరిగా ఈ టీకాను ఇప్పించాలని వారు కోరారు. కోహీర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఈ హెచ్‌పీవీ టీకా శిబిరం నెల రోజుల పాటు కొనసాగుతుందని, మండలంలోని అర్హత కలిగిన అన్ని బాలికలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది మేరీ (ఏంహెచ్పి ), మమత (ఏఎన్ఏం ), శివలీల, రేణుక, ఆశా కార్యకర్తలు మరియు బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పండుగకు ముందస్తు ఏర్పాట్లు పరిశీలించిన చైర్మన్ మహ్మద్ యూనుస్



**జహీరాబాద్ వెలుతురు మార్చి 16:** పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే ఈదుల్ ఫితర్ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన ఈద్గాలో మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సోమవారం జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనుస్ స్థానిక కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఈద్గాను సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పండుగ రోజున వేలాది మంది ముస్లిం సోదరులు ఈద్గా వద్ద నమాజ్ ప్రార్థనల కోసం తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చాలని సంబంధిత అధికారులకు చైర్మన్ సూచించారు. ఈద్గా ఆవరణలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలను సమగ్రంగా అందుబాటులో ఉంచాలని, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా నమాజ్ సమయానికి ఈద్గా పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కచ్చితంగా పాటించేలా పారిశుధ్య సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తాగునీటి సౌకర్యం నిరంతరాయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఈద్గా కమిటీ సభ్యులతో చైర్మన్ మాట్లాడి వారి సూచనలు, అవసరాలను తెలుసుకున్నారు. కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు మున్సిపాలిటీ సిద్ధంగా ఉందని తెలిపారు. చైర్మన్ మహ్మద్ యూనుస్ మాట్లాడుతూ పట్టణంలోని ముస్లిం సోదరులు అందరూ ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో ఈదుల్ ఫితర్ పండుగను జరుపుకునేలా మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, ఈద్గా కమిటీ సభ్యులు, ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కరం కోసం నూతన 100 కెవి ట్రాన్స్ ఫార్మర్ బిగింపు

**- శాశ్వతంగా సమస్యను తీర్చేందుకు కృషి చేస్తాం....**

**- 19 వ వార్డు ఇంచార్జ్ అరవింద్...**






**జహీరాబాద్ వెలుతురు మార్చి 16:** ప్రజల సమస్యల పరిష్కరం కోసం నిత్యం వారికి అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని, వార్డులో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ఇంచార్జ్ డా చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నూతన 100 కెవి ట్రాన్స్ ఫార్మర్ బిగిస్తున్నామని, రాబోయే వేసవి కాలం నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి తాగునీటి సమస్య పరిష్కరం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని 19 వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ అరవింద్ అన్నారు. సోమవారం నాడు పట్టణంలోని అల్లిపూర్ వార్డులో భాగమైన క్రిస్టియన్ కాలనిలో విద్యుత్ సమస్య పరిష్కరం కోసం 100 కెవి నూతన ట్రాన్స్ ఫార్మర్ పెట్టించడం జరుగుతుందని, విద్యుత్ సమస్య పరిష్కరం కోసం తమ విజ్ఞప్తిపై స్పందించినందుకు స్థానిక పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్, షెట్కార్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఇంచార్జ్ డా చంద్రశేఖర్, విద్యుత్ శాఖ డిఈ, ఏఈ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నామని, పనులను వేగంగా పూర్తి చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ మరో మూడు రోజుల్లో పూర్తి చేస్తామని తమకు తెలపడం జరిగిందని అరవింద్ తెలిపారు.

# ఖాసీంపూర్‌లో నూతన వస్త్రాలంకరణ మహోత్సవం

**- చిన్నారులను ఆశీర్వదించిన జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 16:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని ఖాసీంపూర్ గ్రామంలో శ్రీమతిశ్రీ గొల్ల సుజాత రాజు దంపతుల కుమారుడు మరియు కుమార్తెల నూతన వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగి విద్యాభ్యాసంలో రాణిస్తూ కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు కుటుంబ బంధాలను బలోపేతం చేస్తాయని, గ్రామీణ సంప్రదాయాలను నిలబెట్టడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సర్పంచులు మచ్చేందర్, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు రాజా రమేష్, మండల బీఆర్ఎస్వి అధ్యక్షులు అశోక్, మండల బీఆర్ఎస్ యువత ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే ఖాసీంపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, అర్జున్ నాయక్ తాండ బీఆర్ఎస్ అధ్యక్షులు గులాబ్ సింగ్, దిడిగి ప్రసాద్, పెద్దేముల్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొనగా గ్రామస్తులు మల్లేశం, శ్రీకాంత్, సురేష్, చంద్రన్న, శంకర్, ప్రసాద్, లక్ష్మణ్, రవి, రాజు యాదవ్ తదితరులు హాజరై చిన్నారులకు ఆశీర్వాదాలు అందించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య వేడుకను జరుపుకున్నారు.

# భరత్ నగర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు... మత సామరస్యానికి ప్రతీక

**- పాల్గొన్న కాంగ్రెస్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు...**





**జహీరాబాద్ వెలుతురు మార్చి 16:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని భరత్ నగర్‌లో ఆదివారం సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలోద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, జహీరాబాద్ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్, మాజీ రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనదని, ఈ నెలలో ఉపవాసాలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేయడం ద్వారా ఆత్మశుద్ధి కలుగుతుందని పేర్కొన్నారు. రంజాన్ మాసం శాంతి, సహనం, పరస్పర గౌరవం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఇఫ్తార్ విందులు మతాల మధ్య సౌహార్దాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వివిధ మతాలకు చెందిన ప్రజలు ఒకేచోట చేరి పండుగలను కలిసి జరుపుకోవడం సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో పరస్పర గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా సోదరభావాన్ని మరింత బలపరుస్తాయని నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో జీవించాలనే సందేశాన్ని పవిత్ర రంజాన్ మాసం ఇస్తుందని తెలిపారు. సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొనేందుకు ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇఫ్తార్ విందులతో మతాల మధ్య పరస్పర గౌరవం పెరుగుతుందని, రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉండటంతో పాటు నిరుపేదలకు ధనికులు జకాత్ రూపంలో సహాయం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సమాజంలో బలహీన వర్గాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, కౌన్సిలర్లు ఖదీర్, చౌహన్ వాకీల్, మహేష్, ఏఎంసీ డైరెక్టర్ కిషన్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు, మహమ్మద్ మొయిజ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు హాజరై ఇఫ్తార్ విందులో పాల్గొని పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధ్యాయులుగా అలరించిన విద్యార్థులు


**- దుబ్బాక ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం..**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16:** గ్రామం దుబ్బాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తేది: 16-03-2026 సోమవారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యే , కలెక్టర్, ఎమ్మార్వో, డిఇఓ, ఎంఈఓ సర్పంచ్, టీచర్లుగా ఒకరోజు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ పాత్రలతో అలరించారు. కలెక్టరుగా రావుల శివరాం, పాఠశాల హెడ్మాస్టర్ గా గుండాల వైష్ణవి, విద్యాశాఖ మంత్రిగా జి . అక్షయ, ఎమ్మెల్యేగా కంబాలపల్లి నిత్యశ్రీ, డిఇఓ గా దాసరి కాలేబ్, ఎమ్మార్వో గా మద్దెగళ్ళ నిహారిక, ఎం ఈ ఓ గా జి . శ్రీనిత్య, సర్పంచ్ గా సింగారపు హర్షవర్ధన్ లు తమ తమ బాధ్యతలను నిర్వర్తించి ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ గట్టు నర్సింహ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొలను లలిత మాట్లాడుతూ విద్యార్థులైన మీరు గొప్ప పౌరులుగా ఎదిగి దేశానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, అందుకు విద్యే గొప్ప పునాది బాగా చదువుకుని అందరు ఉన్నత స్థితికి చేరాలని హితబోధ చేశారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులనందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండాల రమేశ్, ఏ ఏ పీ సి చైర్మెన్ తుమ్మల పల్లవి, ఉపాధ్యాయులు పి. రేణుక, డి. ధనమ్మ, సి హెచ్. రవి, వాలంటీర్లు సుస్మిత లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలి

**- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16:** ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలకు పెంచి 40 కోట్ల బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో విడుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్న మండల కమిటీ సభ్యులను పూలమాలలు వేసి వారి దీక్షకు మద్దతుగా ఒకరోజు సంఘీభావం లో పాల్గొంటూ ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు గాజుల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు భావనల పెండ్లి బాలరాజు మాట్లాడుతూ ప్రతిరోజు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి 400 మంది ఒపి ద్వారా వైద్యం కోసం వచ్చేవారు 30 పడకల ఆసుపత్రి ఉండడం వలన వారికి వైద్యము అందుట లేదు ప్రతి విషయాన్నికి నల్లగొండకు హైదరాబాదుకు రాస్తున్నారు. కావున ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్లో 40 కోట్లు కేటాయించి ఆస్పత్రిని 100 పడకలుగా పెంచాలని డాక్టర్లను నియమించాలని నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం మండల కమిటీ సభ్యులకు మద్దతు తెలుపుతూ కల్లుగీత కార్మిక సంఘం పూర్తిగా దీక్షలు విజయవంతం కావాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు కునూరు మల్లేశం కోశాధికారి మునుకుంట్ల లెనిన్, పల్లె సత్యం, తోర్పునూరి శ్రీనివాస్, గుండాల ప్రసాద్, కునూరు గణేష్,అంతటి సత్తయ్య ,బావండ్లపల్లి సత్యం, అంతటి నరసింహ, తాళ్లపల్లి జితేందర్, గుడిసె మల్లేశం, గంగాదేవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# భద్రాద్రి, రామయ్యకు బోగారం చేనేత కళాకారుల పట్టు వస్త్రలు

**- సహకారం అందిస్తున్న సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్**



**రామన్నపేట వెలుతురు మార్చి 16:** మండలం బోగారం గ్రామానికి చెందిన చేనేత కళాకారులు భద్రాది రామయ్య కళ్యాణ మహోత్సవానికి చేనేత పట్టు వస్త్రాలు గ్రామ చేనేత కళాకారుల చేతి నైపుణ్యంతో నేసినా వస్త్రాలు పుణ్యక్షేత్రానికి ఇవ్వడానికి బోగారం గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ తన వంతు సహకారం అందిస్తున్నారు, ఈ సందర్భంగా భద్రాచలం దేవాలయం ఈవో దామోదర్ రావు పట్టు వస్త్రాలు తయారు చేసే చేనేత మగ్గాలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, చేనేత కళాకారుల సంఘం అధ్యక్షులు రాపోలు గణేష్, ఎలగం దుల కరుణాకర్, గుర్రం శ్రీనివాస్, గుర్రం సంతోష్, మిర్యాల సురేందర్, నేరటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశాల సందర్భంగా గన్‌పార్క్ అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నివాళులు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా హైదరాబాద్‌లోని గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు, మాజీ మంత్రి టీ. హరీష్ రావు తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభాన్ని పురస్కరించుకుని అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ విధానాలపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని, వాటి అమలుకు రాష్ట్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కే. మాణిక్ రావు కూడా పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఎకో బజార్లో కార్యక్రమం.


**- జ్యూట్ బ్యాగులు తయారీపై , పేపర్ క్రాఫ్ట్ పై శిక్షణ కార్యక్రమం**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16:** క్యాంపస్ ఏకో బజార్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట నందు జ్యూట్ బ్యాగుల తయారీ పై, మరియు పేపర్ క్రాఫ్ట్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. . ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రహత్కాణం మాట్లాడుతూ , యువతీ యువకులు స్వ శక్తితో ఎదగడానికి జ్యూట్ బ్యాగులు తయారీ చాలా ఉపయోగపడుతుందని, దాని ద్వారా తమ యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జ్యూట్ బ్యాగుల మేకర్ శైలజ మాట్లాడుతూ,జ్యూట్ బ్యాగుల అల్లికపై, వాటి మార్కెటింగ్ పై విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉద్యోగాలు రాని ఎడల బాధపడవలసిన అవసరం లేదని, స్వశక్తితో తామే ఉపాధిని కల్పించుకునే స్థాయికి ఎదగాలని, అందుకు ఈ జూట్ బ్యాగ్ ల తయారీ అనేది ఒక అవకాశం అని, అంతే కాకుండా ఇది తమ ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ జే చిన్నబాబు, డాక్టర్ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం అనిత, టి శ్రీనివాసులు, డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రవీందర్రావు, డాక్టర్ రాచమళ్ళ శ్రీనివాస్, ఏ.ఓ. జీ .కరుణాకర్,అమర్, జె.నరేష్, ఏ.ఆంజనేయులు, రాధిక, రవి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్లంకి గ్రామంలో అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం.





**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16:** మండలంలోని వెల్లంకి గ్రామంలో ఇండియన్ ఆయిల్ కంపెనీ వారి సౌత్ ఈస్టన్ ప్రాంత పైపులైన్ లెవెల్ థర్డ్ లో భాగంగా ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించారు.అకస్మాత్తుగా పైప్ లైన్ నుంచి గ్యాస్ లీక్ అయి,అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి,ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు,స్థానికులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ యొక్క అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ఆర్.బీకూ,డ్రైవర్ ఆపరేటర్ ఎన్.కాశీరాం,ఫైర్ ఫైటర్స్ ఏ.కృష్ణ, సిహెచ్. మధు ,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సిబ్బంది,మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

- కులమతాలకు అతీతంగా అందరు కలసిమెలసి ఉండాలి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మంచాల వెలుతురు మార్చి 16:** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో రంజాన్ మాసంలో సందర్భంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ఆధ్వర్యంలో స్థానిక మజీద్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి హాజరై ఈసందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షచేస్తూ కులమతాలకు అతీతంగా అందర్నీ ఆహ్వానిస్తూ ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం చాలాసంతోషకరం అనిఅన్నారు మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులుఅని అన్నారు ఎల్లప్పుడూ కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయి భాయి అంటూ కలిసి మెలిసి ఉండాలి అని అన్నారు ఈసందర్భంగా ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శు భా కాంక్షలు తెలిపారు కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ యూసుబ్ అలీ సలామ్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ మాజీ సర్పంచ్ ఆనంగళ్లయాదయ్య కాం గ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్యముదిరాజ్ అంతటి రాజుగౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ పంబాల శివకుమార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్ యూత్ కాంగ్రెస్ నా యకులు రావులనాగరాజు కొల్లోజు విశ్వనాథ్ చారి మైనారిటీ నాయకులు మహమ్మద్ గాలాబ్ జహంగిర్ మహమ్మద్ హమీద్ మహమ్మద్ రఫిక్ సర్వర్ ఖలీల్ సలీమ్ ఇర్ఫన్ ముస్లిం సోదరులు భారీ ఎత్తున ఇఫ్తార్ విందులోపాల్గొన్నారు

## ఎల్లమ్మ తండా గ్రామం అభివృద్ధికి 25 లక్షలు మంజూరు


- మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్



**మంచాల వెలుతురు మార్చి 16:** మంచాలమండలం ఎల్లమ్మతండా గ్రామంలో మాజీ ఎంపీపీ తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి అని దృఢ సంకల్పంతో ప్రతి గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తూపనులు ప్రారంభిస్తున్న గొప్ప డైనమిక్ అభివృద్ధి ప్రదాత ప్రియతమా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డి అన్నారు నియోజకవర్గంలో ఏ గ్రామం నుండి పార్టీలకు అతీతంగా ఏ నాయకులు ప్రజలు తనదగ్గరకు వెళ్లిన మీకు మీ సమస్య ఏమిటి అనిఆప్యాయంగా పలకరిస్తూ వాళ్ల సమస్యలు తెలుసుకొని వెంటనే అధికారులతో మాట్లాడి స మస్యలు పరిష్కరిస్తున్న గొప్పఎమ్మెల్యే మల్ రంగారెడ్డి అన్నారు ఎల్లమ్మ తండ గ్రామానికి అడ గగానే గ్రామంలోని మౌలిక వసతులసదుపాయం అభివృద్ధి కోసం అండర్ డ్రైనేజీ సిసి రోడ్ల కో సం 25 లక్షలు మంజూరు చేసిన ప్రియతమ ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు ఎమ్మెల్యేగారి సహకారంతో ఎల్లమ్మతండా గ్రామాన్నిపూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాంఅని అన్నారు

## కమలానగర్ అసోసియేషన్ కార్యాలయంలో అగ్నిప్రమాదంపై విచారణ కోరుతూ కలెక్టర్‌కు ఫిర్యాదు

- ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించిన కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**కాప్రా, మార్చి 16 (వెలుతురు):** కాప్రా సర్కిల్ పరిధిలోని కమలానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ కమలానగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కాలనీ ప్రజలకు సేవలు అందించే అసోసియేషన్ కార్యాలయంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనపై కాలనీ వాసుల్లో పలు అనుమానాలు నెలకొన్నాయని తెలిపారు. ఈ ఘటనతో కాలనీ ప్రజల్లో ఆందోళన నెలకొందని పేర్కొన్నారు.అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలను పూర్తిగా వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరారు. అలాగే కాలనీ ప్రజల భద్రత దృష్ట్యా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజావాణిలో సమర్పించిన ఫిర్యాదును అధికారులు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమలానగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.మీకు కావాలంటే ఇంకా బలమైన పేపర్ స్టైల్ హెడ్డింగ్‌లతో మరో 23 వెర్షన్లు కూడా తయారు చేసి ఇవ్వగలను.

## పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని కోరుతూ టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

- ఫీజు బకాయలు రాకపోతే చాక్ డౌన్ చేస్తాం
- టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 16** తెలంగాణ లెక్చరర్ల ఫోరం టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ సోమవారం నాడు ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉండడం వలన వివిధ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు వేతనాలు సరిగా పొందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసి అధ్యాపకులకు,విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని, ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గతంలో చెప్పినట్లుగా పెండింగ్ బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు,ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో అధ్యాపకులు అందరం కలిసి చాక్ డౌన్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్,బాల్ రెడ్డి,ప్రభాకర్,మురళి,నరేష్ కుమార్, మోహన్, భాస్కర్, మహిపాల్, సయ్యద్, శ్రీనివాస్, అఖిల్,సతీష్ కుమార్,రాజేష్ అంజయ్య, నర్సింలు, దేవరాజ్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ 6 గ్యారెంటీలు అన్ గ్యారెంటీగా మారాయి...

- కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలతో ప్రజానీకాన్ని మోసం చేసింది...
- రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం..
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్ వెలుతురు మార్చి 16:** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి నిలువునా మోసం చేసిందని , కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు ఆన్ గ్యారంటీగా మారాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రోజున బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో ఉందన్నారు. నాడు అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి నేడు ఇచ్చిన వాగ్దానాలు, హామీల పై దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500 , రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు‘ రైతు భరోసా“కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలోరూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండాపోయిందన్నారు.చేయూత “ పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు. ఆరుగ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా 6 గారంటీలను సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలు కోసం బీజేపీ ప్రజల కు అండగా నిలుస్తుందని, ఎలాంటి పోరాటానికైనాసిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఆరూ గ్యారెంటీ ల అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.జిల్లా నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్ , పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎలుక పెల్లి స్వామి, మండల జనరల్ సెక్రెటరీ గొట్టుముక్కల తిరుపతిరెడ్డి. సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు, పబ్బతిరుపతి, సత్తయ్య కుమార్, హరిక్రిష్ణ కమెరా వెంకటేష్ ,అజయ్, ఈశ్వర చారి జాడి రాజు, రాఘవ రెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

- పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 16:** అమెరికా ఇజ్రాయేల్ చేస్తున్న యుద్ధలు ఆపాలని,యుద్ధం వల్ల పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ నేడు రాష్ట్ర పార్టీ పిలుపు లో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో జగతగిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద ఖాళీ గ్యాస్ సిలిండర్ లను ప్రదర్శించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలు తన గుప్పెట్లో ఉండాలని అన్ని సంపదలన్నీ అమెరికా చేతిలో ఉండాలని భావిస్తూ ట్రంప్ చేస్తున్న యుద్ధోన్మాద చర్యలను ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలు ఖండిస్తున్నారని ప్రపంచంలో శాంతి నెలకొల్పాలుని కోరుతూ దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు నిరసనలు ప్రదర్శనలు చేస్తున్నారని అందులో భాగంగానే సిపిఐ ఆధ్వర్యంలో యుద్ధోన్మాదం నశించాలి ,ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, యుద్ధం వల్ల పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధరలను మరియు నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, గ్యాస్ సరఫరా లో జరుగుతున్నటువంటి ఆలస్యాన్ని అరికట్టాలని,బుక్ చేసిన వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.కొంతమంది దీన్ని అమెరికా ఇజ్రాయిల్ మరియు ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం గా భావిస్తూ మనకి ఏమి సంబంధం లేదని మనకు ఏలాంటి నష్టం లేదని భావించి యుద్ధం వద్దన్న వాళ్లను ఇరాన్ వెళ్ళండి అన్నవాళ్లు గ్యాస్ ధర పెరిగితే యుద్ధం వల్ల పెరిగిందని సమాధానాలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని యుద్ధము ఎక్కడ జరిగినప్పటికీ అంతిమంగా నష్టపోయేది 99% ఉన్నటువంటి పేద మధ్యతరగతి ప్రజలే కాబట్టి వెంటనే అశాంతికి కారణమైతున్నటువంటి యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఆటంకం లేదని ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ అసలు గ్యాస్ బుకింగ్ కావట్లేదని ఒకవేళ బుకింగ్ అయితే సిలిండర్ పైన 100 నుండి 200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని కావున ప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎదురుకుంటున్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని మాట్లాడాలని ఏదో రాజకీయ పబ్బం గడుపుకోవడానికి అబద్ధాలు మాట్లాడితే ప్రజలు తిరగబడతారని కావున ప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్నటువంటి తక్షణ సమస్య అయినటువంటి ధరల పెరుగుదలను అరికట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి పార్టీ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ మండల కోశాధికారి సదానంద్ శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు శాఖ సభ్యులు ఇమామ్ రవి సామెల్ కొండయ్య విజయ్ యాదగిరి లతోపాటు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎంపీపీ ఎస్ శేరిగూడ పాఠశాల విద్యార్థుల కు వన భోజనాలు ఏర్పాటు చేసిన అలోహఫార్మ్స్ యజమాని మన్నెం హనుమంత్ రెడ్డి







**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 16:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ ఎంపిపి ఎస్ పాఠశాల హెచ్ఎం ప్రవీణ్ కుమార్ మరియు వారి టీచర్ ల బృందంఆధ్వర్యంలో విద్యార్థులను గ్రామ సమీపంలోని అలోహ ఫార్మ్స్ దగ్గర వన భోజనాలకు తీసుకొని వెళ్లడం జరిగింది ఈసందర్భంగా అలోహఫార్మ్స్ యజమాని మన్నెం హనుమంత్ రెడ్డిగారు విద్యార్థులకు మరియు టీచర్లకు భోజనాలు ఏర్పాటు చేయడంతో ఈ స మాజంలో అన్నింటికంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని గురువులను పూజించే సమాజం ఎల్లపుడు సంతోషంగా ఉంటుందని అన్నారు ఈఫార్మ్ లో ఉన్న పచ్చని ప్రకృతిలో చిన్నారి వి ద్యార్థులు ఆటలు ఆడుతూపాటలు పడుతూ సరదాగా గడిపారు ఈకార్యక్రమంలో శేరిగూడ జిల్లా పరిషత్ పాఠశాల జిహెచ్ఎం శ్రీనివాసులు మరియువారి బృందం తపస్ రంగారెడ్డి జిల్లాప్ర ధాన కార్యదర్శి పూజరి రమేశ మండల అధ్యక్షులు వడ్ల రాజేందర్ తపస్ భాద్యులు ఆంజనేయు లు మహేష్ లతో పాటు ట్రైనీ టీచర్లు పాల్గొన్నారు ఈసందర్భంగా టీచర్లు అంత కలిసి ఫార్మ్ యజమాని మరియు సమాజ సేవకులు మన్నెం హనుమంత్ రెడ్డి గారిని శాలువా సన్మానించి ధన్య వాదములు తెలియజేశారు

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని చలో అసెంబ్లీ బయలుదేరిన రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య గౌడ్ అరెస్టు చేసిన పోలీసులు





**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:** చలో అసెంబ్లీ ముట్టడి మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ముట్టడి కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావలసిన గ్రామ పంచాయతీలకు పెండింగ్ బిల్లులు వచ్చిన గాని మాజీ సర్పంచులకు ఇవ్వడం లేదు మాజీ సర్పంచులకు నూతన సర్పంచులకు పంచాయితీ సెక్రటరీలకు పైసల పంచాయితీ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం! ఈ కార్యక్రమములో భాగంగా అసెంబ్లీ వైపు వెళుతుండగా ఇంటలిజెన్స్ పోలీస్ సహకారముతో నయవంచక రేవంత్ ప్రభుత్వం మానవ హక్కుల కమిషనర్(HRC) హైదరాబాద్ ఆఫీస్ వద్ద పోలీస్ లు అరెస్ట్ చేసి అబిడ్స్ పోలీస్ స్టేషనికి తరలించడం జరిగింది. తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2019 -24 వరకు గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 29 నెలలు అవుతున్న బిల్లులు చెల్లించడం లేదని అసెంబ్లీ సమావేశంలో మంత్రులు, ఏమ్మెల్యే లు మా సమస్యను పరిష్కరించాలి అని పెద్ద ఎత్తున బిల్లులు రావలసిన సర్పంచులు అసెంబ్లీ వద్దకు చేరుకొని నిరసన తెలపడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి గ్రామపంచాయతీలకు మాజీ సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం నుంచి 15 ఆర్థిక సంఘం బిల్లులు చెల్లించడం లేదు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాఖీజ నుండి పనిచేసిన బిల్లులు రాణఖీ స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి పనిచేసిన బిల్లులు కొంతమంది సర్పంచుల మన ఊరు మనబడి బిల్లులు సంవత్సరాల తరబడి ప్రభుత్వం చెల్లిస్తాదని ఎదురు చూసి ఎదురుచూసిన ప్రయోజనం లేకుండా పోయింది వడ్డీలకు అప్పులు తేవడం వల్ల విపరీతంగా వడ్డీలు పెరిగిపోయినాయి ఆర్థికంగా మాజీ సర్పంచుల కుటుంబాలు చిన్నాభిన్నభావుతున్నది కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు కూడా చేస్తున్నారు కొంతమంది సర్పంచులు చాలా ఆర్థిక ఇబ్బందులతో కుషించిపోతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ మంత్రి సీతక్క గారు మాజీ సర్పంచుల పెండింగ్ చెల్లించే విధంగా చర్యలు చేపట్టి మాజీ సర్పంచుల సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలి లేనియెడల పెద్ద ఎత్తున వివిధ రూపాలలో మా నిరసన తెలుపుతాము తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య కార్యదర్శి కేశబోయిన మల్లయ్య, రాష్ట్ర నాయకులు మోడెం విద్యాసాగర్,రాష్ట్ర నాయకులు బొడ్డు నరసింహ యాదవ్ మంగ నరసింహులు రజిత సుధాకర్ అనసూయ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలన్నింటినీ విడుదల చేయాలి

- ఫీజు బకాయిలు విడుదల చేయమంటే గాంధీ విగ్రహం కడతామనడం హాస్యాస్పదం.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:** పెండింగ్లో ఉన్న మెస్ చార్జీలన్నింటినీ విడుదల చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరిగిన సమావేశంలో లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా విడుదల చేయాల్సినటువంటి మెస్ చార్జీలను ఎనిమిది నెలలకు ఒకసారి విడుదల చేయడం చాలా బాధాకరమని బీసీ వసతి గృహ సంక్షేమ అధికారులు అప్పులు చేసి మరీ హాస్టల్లో నడపవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. అలాగే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకుండా మూసీ సుందరీకరణ గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో వేల కోట్లు ఖర్చు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును వదిలిపెట్టి చనిపోయిన గాంధీ విగ్రహం ఎందుకు పెడుతున్నట్లో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టేకోలు దీపేందర్, శివ మహేష్ యాదవ్ అనిల్ విక్రం రాజు సునీల్ కుమార్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ వారి నివాసం వద్ద మర్యాదపూర్వక కలిసి వతో సత్కరించడం జరిగింది. వారి వెంబట కాంగ్రెస్ నాయకులు సల్మాన్, ప్రేమ్, జాకీ హుస్సేన్ ఉన్నారు.

హైదరాబాద్ వెలుతురు మార్చి 16:

# చౌటుప్పల్ లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 శిక్షణ తరగతులు..




**చౌటుప్పల్ వెలుతురు మార్చి 16:**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ , రూరల్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ -2026 శిక్షణా తరగతులు చౌటుప్పల మున్సిపల్ పరిధిలోని లక్కారం బేతి సుభాష్ రెడ్డి ఫామ్ హౌస్ లో సోమవారం సాయంత్రం నాలుగు గంటల కు ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతులు మంగళవారం నాలుగు గంటల వరకు కొనసాగుతాయి. శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్య వక్త డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి దీపారాధనతో ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో వీరెల్లి చంద్రశేఖర్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ దూడల భిక్షం గౌడ్ రమణ గోని శంకర్ ముత్యాల భూపాల్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి కౌన్సిలర్లు ఆలే శ్రీలత చిరంజీవి పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య బుడ్డ సురేష్  మరియు పుర ప్రముఖులు రూరల్ ప్రముఖులు బూత్ అధ్యక్షులు సీనియర్ లీడర్లు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ను కలిసిన జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ నేతలు .

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 16:**



నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ అసోసియేషన్ నేతలు సోమవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ (ఐపీఎస్) ను కలిసి నిజాంపేట్ జర్నలిస్టు కాలనీలోని లక్ష్మీ గణపతి ఆలయం వద్ద వేసిన ఫెన్సింగ్ ను తొలగించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ సమస్యను వివరిస్తూ జర్నలిస్టు కాలనీ లో గల లక్ష్మీ గణపతి ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతూ ఉన్నందున ఆలయానికి సంబంధించిన స్థలంలో ఇటీవల హైడ్రాధికారులు ఫెన్సింగ్ వేశారని వివరించారు. ఇదే విషయమై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్కు గతంలోనే ఆలయానికి, అసోసియేషన్ కార్యాలయానికి స్థలం కేటాయించాలంటూ అభ్యర్థనలు కూడా పంపించినట్లు హైడ్రా కమిషనర్ కు వివరించారు. దీంతో నిజాంపేట జర్నలిస్టు కాలనీలోని లక్ష్మీ గణపతి ఆలయానికి ఆనుకుని ఉన్న కొంత భాగం ఫెన్సింగ్ ను తొలగించి తాత్కాలికంగా భక్తుల అన్నదానం కోసం ఉపయోగించుకునేటట్లు బాచుపల్లి రెవెన్యూ అధికారులకు తాను సూచనలు ఇస్తానని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. హైడ్రా కమిషనర్ని కలిసిన వారిలో వార్త గోవిందరావు, దామెర జగదీశ్వర్ గుప్తా, సిటీ కేబుల్ సత్యనారాయణ, దేవేందర్ గుప్తా, పి మల్లికార్జున్ , కే సతీష్ తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీలకు చట్ట బద్ధత కల్పించాలి

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.**




**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 16:**
బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించకుండా గవర్నర్ నోటి వెంట అవాస్తవాలు చెప్పించడాన్ని నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేసిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.అనంతరం ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ప్రభుత్వ తీరును నిరసిస్తూ అమర వీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్  మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శానిటేషన్ కార్మికులతో కలిసి ప్రాంతంలోని పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించిన కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ లలిత్‌కుమార్.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 16:**
సోమవారం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ లలిత్‌కుమార్, ఐఏఎస్ కొంపల్లి సర్కిల్-56 పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా శానిటేషన్ కార్మికులతో కలిసి ప్రాంతంలోని పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్  సెంట్రల్ పార్క్ మార్కెట్ రోడ్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి దుకాణదారులతో మాట్లాడి ప్రతి దుకాణం ముందు తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్‌బిన్‌లలో వేయాలని సూచించారు. ఈ ఆదేశాలను పాటించని దుకాణాలపై జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు.అనంతరం జయభేరి పార్క్ మరియు ఉమామహేశ్వర కాలనీ ఫాక్స్ సాగర్ చెరువు కట్ట ప్రాంతాలను సందర్శించి అక్కడి పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్  ఎన్. కృష్ణారెడ్డి ,సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఇంజనీర్  ఎం. తిరుపతి, ఏఈఈ కుమారి, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దూలపల్లి లోని శ్రీశ్రీశ్రీ  భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 16:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి లో  శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సోమవారం ముఖ్యఅతిథిలుగా హాజరయ్యి ఆ  మల్లికార్జున స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ  ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో,నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషలతో ఆయురారోగ్యాలతో  ఉండాలని కొనియాడారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హన్మంతన్ననీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

**- రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చాలి.**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జహంగీర్.**

**- ప్రారంభమైన సిపిఎం నిర్వహిక నిరాహార దీక్షలు.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16:**
ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చి అసెంబ్లీ సమావేశాల్లో 40 కోట్లు నిధుల కేటాయించి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి గేటు ముందు ప్రారంభించడం జరిగింది. సిపిఎం మండల నాయకులు 8 మంది నిర్వహిక దీక్షలో కూర్చోగా వారికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎంపీ జహంగీర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లేక అశోక్ రెడ్డి పూలమాలవేసి దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస మౌలిక వస్తు లేక ఈ ప్రాంత ప్రజలకు ప్రజా వైద్యం అందకుండా పోతుందని అత్యవసర పరిస్థితి వస్తే దూరప్రాంతాలకు పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని నియోజకవర్గ కేంద్రంగా 8 మండలాల గ్రామాల ప్రజలకు 56 సంవత్సరాల నుండి వైద్య సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రి నేడు పరిమితమైన పాత భవనంలో ఎప్పుడు కోలుతుందో తెలియని ప్రమాద పంచుల్లో ఉందన్నారు. ఏరియా ఆసుపత్రి బోర్డు పెట్టి 10 సంవత్సరాలు గడుస్తున్న ఆచరణకు నోచుకోలేదని 50 పడకల కోసం అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శిలాఫలకం వేసి మూడు సంవత్సరాలు గడుస్తున్న కనీసం నిధులు రాక దుర్భర పరిస్థితిలో ఉందని అన్నారు.ఈ ప్రభుత్వాసుపత్రి ప్రధమ చికిత్స, పోస్టుమార్టంలకే పరిమితమైంది. తప్ప పేదలకు వైద్యం ఉండడం లేదని వాపోయారు. ప్రతిరోజు 400 మంది అవుట్ పేషెంట్లు వైద్యం కోసం వస్తారని రోగుల సంఖ్యకు అనుగుణంగా డాక్టర్లు లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని, ప్రాంత ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. అన్నారు. గర్భిణీ స్త్రీలకు కనీసం స్కానింగ్ లేకపోవడంతో ప్రతిసారి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రసవాల సంఖ్య గణనీయంగా తగ్గిందని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రభుత్వ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో 40 కోట్ల రూపాయల నిధులు కేటాయించి వంద పడకల నూతన భవనం నిర్మించి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి పై స్పష్టమైన ప్రకటన చేసేదాకా నిరాహార దీక్షలకు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి పాల్గొన్నారు.నిరవదిక నిరాహార దీక్షలో కూర్చున్న నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జలల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర నరసింహ చారి, కందుల హనుమంతు మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, నాగటి ఉపేందర్, వేముల సైదులు, చానకొండ రాము మొత్తం ఎనిమిది మంది ఉన్నారు. ఈ దీక్షలకు తెలుగుదేశం పార్టీ  నాయకులు ఫజల్ బేగ్, నకిరేకంటి గణేష్,దండగుల రాములు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులుసంఘీభావం తెలిపారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నగేష్, జంపాల అండాలు మండల నాయకులు గన్నేబోయిన విజయభాస్కర్,నీల అయిలయ్య, ఎండీ రషీద్,గాదె నరేందర్, ఆవనగంటి నగేష్, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్, పులిబిక్షం, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, కొమ్ము అంజమ్మ,కూనూరు మల్లేశం,గన్నేబోయిన శ్రీనివాస్, ఆవనగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

**- బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**

**- అభివృద్ధి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళికాబద్ధంగా  ముందుకెళ్లాలి.**



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 16:**
జీహెచ్ఎంసీ పునర్విభజన అనంతరం ఏర్పడిన సర్కిళ్లు, వార్డుల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో  కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కెపి.వివేకానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ పునర్విభజన తర్వాత ఏర్పడిన నూతన వార్డుల్లో ప్రజల అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, స్థానిక ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని వార్డులలో సమగ్ర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను అందించాలన్నారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, స్మశాన వాటికలు, పార్కులు, నాలాలు, వీధిదీపాలు తదితర సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే వివిధ కాలనీలు, బస్తీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళిక బద్ధంగా వ్యయప్రణాళికలు రూపొందించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ. శ్రీకాంతి, ఈఈ భద్రు, డీఈలు పాపమ్మ, అనురాగ్, విరాట్ రాజ్‌కుమార్, వసంత, బాలమురళీ, ఏఈలు సురేందర్ నాయక్, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, రవీందర్, కీర్తిరెడ్డి, సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## భారత సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన మోడీ

**- బిబిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్**




**మోత్కూరు, మార్చి 16 (వెలుతురు న్యూస్ ):**
భారతదేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టుపెట్టి ట్రంప్ మాటలకు తలొగ్గుతూ దేశ, విదేశాంగ విధానాన్ని తుంగలో తొక్కి ట్రంప్ చేతిలో మోడీ కీలుబొమ్మలా మారారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో  సిపిఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత్ పై యుద్ధ ప్రభావం పడనీయనంటూ  అవాకులు, చేవాకులు పేలిన విశ్వగురు దేశంలో  ఎల్పిజీ గ్యాస్ కొరతతో అనేక నగరాలల్లో హాస్టళ్ళు, హోటళ్ళు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అమెరికా ఇజ్రాయిల్ సంయుక్తంగా  ఇరాన్ పై చేస్తున్న విధ్వంసక యుద్ధం వలన  ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలతో పాటు భారతదేశంలో కూడా సామాన్యులపై బారం పడుతున్నాయన్నారు. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు కమర్షియల్ సిలిండర్లపై 115 రూపాయలు గ్యాస్ ధరలు పెంచి సామాన్యులకు బారాలు వేస్తున్నారని, గ్యాస్, చమురు కొరతతో ప్రజలుఇబ్బందులు పడుతున్నారన్నారు. చౌకగా ముడిచమురు అందిస్తున్న రష్యా వద్ద కొనుగోలు చేయొద్దని అమెరికా ఆంక్షలతో తలొగ్గిన మోడీ ఇరాన్ యుద్ధ నేపథ్యంలో 30 రోజులపాటు రష్యా వద్ద పెట్రోల్ కొనుగోలుకు అవకాశం ఇస్తున్నానని  ప్రకటించడం పట్ల మోడీ అసమర్థత వెల్లడైందన్నారు.ఒకవైపు స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంతో బహుళ జాతి సంస్థలకు యదేచ్ఛగా తలుపులు బార్లు తెరిచి దేశ సంపదను దోచుకునే విధంగా భారత రైతాంగాన్ని వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ముక్తకంఠంతో ఎదిరించాలని కోరారు.ప్రపంచవ్యాప్తంగా  శాంతి సామరస్యాలతో  మెలిగే మానవాళిని కబళించే యుద్ధాలనికి వ్యతిరేకంగా యువకులు, మేధావులు, సామాజికవేత్తలు  వెలిగెత్తి చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో  సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,  మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్లో విద్యకు 15% నిధులు కేటాయించాలి

**- అర్బన్ నక్సలైట్ల ప్రభావంతో రూపొందిన విద్యా కమిషన్ నివేదికను బహిష్కరించాలి.**

**- యువ న్యాయవాదులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**- బీజేవైఎం నాయకులు, న్యాయవాది నక్క ప్రమోద్**



**కరీంనగర్ వెలుతురు మార్చి 16:**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విద్య ప్రధాన ఆధారం. నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటేనే సమాజం ముందుకు సాగుతుందనీ, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ "అభయహస్తం" పేరుతో నిర్వహించిన ప్రచారంలో విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీ మేరకుతెలంగాణ బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి బీజేవైఎం నాయకులు,  న్యాయవాది నక్క ప్రమోద్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ  కూడా భారత్ జోడో యాత్ర సందర్భంగా విద్యారంగ విషయంలో  ప్రజలకు హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువ న్యాయవాదుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పలు హామీలు ఇచ్చిందన్నారు. ముఖ్యంగా 5 సంవత్సరాల లోపు ప్రాక్టీసింగ్ జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల రూ.5,000 గౌరవ భృతి ఇవ్వడం, యువ న్యాయవాదులకు ప్రత్యేక ఇన్స్టిట్యూట్ ద్వారా శిక్షణ అందించడం,బార్ కౌన్సిల్కు ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల నిధులు కేటాయించడంవంటి హామీలు ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.  ప్రతి సంవత్సరం సుమారు 2500 నుండి 3500 వరకు నూతనంగా అడ్వొకేట్లు తెలంగాణలో ఎన్రోల్ అవుతున్న నేపథ్యంలో, యువ న్యాయవాదుల సంఖ్య నిరంతరం పెరుగుతుందని, అయితే ఈ హామీలు ఇప్పటివరకు అమలులో కనిపించడం లేదని. యువ న్యాయవాదులు తమ వృత్తి ప్రారంభ దశలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ఈ హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పాఠశాల భవనాలు, ఉపాధ్యాయుల ఖాళీలు, ఆధునిక విద్యా సదుపాయాలు మెరుగుపడాలంటే విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించడం అత్యవసరం అని అన్నారు.  రాబోయే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని ఆయన కోరారు.అర్బన్ నక్సలైట్ల అని చెప్పుకునే వారి చేత తయారు చేసిన విద్యా కమిషన్ నివేదికలో అనేక తప్పుగా తడకలాగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి నివేదికలు విద్యా వ్యవస్థను బలోపేతం చేయకుండా సమాజంలో గందరగోళాన్ని సృష్టించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అర్బన్ నక్సలైట్ల ప్రభావంతో రూపొందిన విద్యా కమిషన్ నివేదికను ప్రభుత్వం వెంటనే బహిష్కరించి, దేశ అభివృద్ధికి దోహదపడే జాతీయ విద్యా విధానం  ను తెలంగాణలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని  న్యాయవాది, బీజేవైఎం నాయకులు నక్క ప్రమోద్ డిమాండ్ చేశారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**- బిబి మోత్కూర్ తహశీల్దార్ పి. జ్యోతి**




**మోత్కూరు, మార్చి 16 (వెలుతురు న్యూస్ );**
భారత దేశంలో భిన్నత్వం లో ఏకత్వానికి,లౌకికత్వానికి, మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని తహశీల్దార్ పి. జ్యోతి అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని డ్రైవర్  కాలనీ లో ప్రభుత్వం పక్షాన ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో మతసామరస్యాన్ని ఐక్యతను పెంపొదించి పరమావధిగా సాగే పవిత్ర మాసం రంజాన్ అని పేర్కొన్నారు.  ప్రస్తుతం ఎండలు ఎక్కువగా మండు తుండటంతో ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్  వెంకటేశ్వర రెడ్డి, ఆర్.ఐ సుమన్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, వైస్ చైర్మన్ వైస్ చైర్మెన్ పల్లెర్ల  వెంకన్న గుప్తా, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, అవిశెట్టి ఆవిలిమల్లు , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్,  మహమ్మద్ సమీర్ , ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

**- ఎర్రగడ్డలో పట్టపగలే ఇంట్లో దోపిడీ**

**హైదరాబాద్,మార్చి16( వెలుతురు):**
సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రగడ్డ ప్రేమ్ నగర్‌లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. శుభకార్యానికి వెళ్లి వచ్చేసరికి దొంగలు ఇంటిని గుల్లచేశారు. సోమనాథ్ నాయక్ అనే వ్యక్తి ఇంట్లో 14 తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సనత్ నగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, క్లూస్ టీమ్ ఆధ్వర్యంలో ఆధారాలు సేకరించారు. పోలీసులు నాలుగు ప్రత్యేక టీములుగా ఏర్పడి, ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. చోరీ ఎలా జరిగింది? ఎవరెవరు ఉన్నారు? దొంగతనం చేసిన వస్తువులను ఎక్కడికి తీసుకెళ్లారు అనే విషయాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పాతబస్తీలో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మార్చి16( వెలుతురు):**
హైదరాబాద్ ఫలక్‌నుమా పరిధిలోని ఫరూక్‌నగర్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక బస్‌డిపో పక్కన ఉన్న దుకాణంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. క్రమంగా అవి పక్కనున్న ఫర్నిచర్ షాపు, ఇతర దుకాణాలకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిపమాక సిబ్బంది  సంఘటన స్థలికి చేరుకొని మంటలు ఆర్పుతున్నారు. పక్కనే ఇండేన్ గ్యాస్ గోదాం  ఉండటంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ముదిరాజులు, బెస్త, చేపల విక్రయదారులకు ప్రయోజనకరంగా కేంద్ర ప్రభుత్వ పథకం

**- సిఎస్ సి వి ఎల్ ఈ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేముల అనిల్ కుమార్...**



**కరీంనగర్ వెలుతురు మార్చి 16:**

మత్స్యకారులకు, ఆక్వా రైతులకు ప్రధాన మంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ–యోజన కింద తక్కువ వడ్డీకే బ్యాంక్ లోన్ లు , ఇన్సూరెన్స్ , సబ్సిడీలు , శిక్షణ వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడమే లక్ష్యంగా ఇట్టి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు సి ఎస్ సి వి ఎల్ ఈ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేముల అనిల్ కుమార్ తెలిపారు మల్కాపూర్ లోని సి ఎస్ ఎస్ సి సెంటర్ లో మత్యకారులకు ధ్రువీకరణ పత్రాలను అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎఫ్ డి పి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా నేరుగా చేపల క్రయ విక్రయాలు బహిరంగ మార్కెట్ లో రిజిస్ట్రేషన్ , ఇ–వేలం , మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. దీని ద్వారా చేపలు పట్టడం , విక్రయించే ముదిరాజులు , బెస్త ఇట్టి రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి వారి వ్యాపారాన్ని మరింత అభివృధి పరుచుకోవడానికి ఎంతో దోదపడుతుందన్నారు.. జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్యకారులు దగ్గరలోని సి ఎస్ సిసెంటర్ లో తమ పేర్లను నమోదు చేసుకుని ధ్రువీకరణ పత్రాలను పొందాలని సూచించారు. మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపే ఇట్టి పథకాన్ని తీసుకువచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ కి ,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సమావేశాల నిర్వహణపై హరీష్ అసంతృప్తి

**కేవలం వారం - రోజుల్లోనే ముగిస్తే కుదరదు**

**హైదరాబాద్,మార్చి16( వెలుతురు):**

తెలంగాణ శాసనసభ బ్జడెట్ సమావేశాల నిర్వహణ తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్‌లో పనిదినాలు చాలా తక్కువగా ఉన్నాయని, ఇది ప్రజా సమస్యలపై చర్చను నీరుగార్చడమేనని ఆయన ఆరోపించారు. ఈ నెల 30వ తేదీ వరకు సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవానికి సభ నడిచేది వారం రోజులు కూడా ఉండదని హరీష్ రావు పేర్కొన్నారు. సమావేశాల మధ్యలో ఉగాది, రంజాన్, శ్రీరామనవమి వంటి పండుగలతో పాటు రెండు ఆదివారాలు వస్తున్నాయని, ఆ ఐదు సెలవు దినాలను మినహాయిస్తే చర్చకు చాలా తక్కువ సమయం మిగులుతుందని ఆయన గణాంకాలతో సహా వివరించారు. సమావేశాల అజెండాపై క్లారిటీ ఇస్తూ, మార్చి 17 , 18 తేదీలలో గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతుందని, ఆ తర్వాత మార్చి 20వ తేదీన ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతుందని ఆయన వెల్లడించారు. అయితే, బ్జడెట్ వంటి కీలక అంశంపై సమగ్రంగా చర్చించే అవకాశం లేకుండా ప్రభుత్వం షెడ్యూల్‌ను కుదించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ సెలవుల వల్ల తగ్గిన పనిదినాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం మార్చి 29వ తేదీ ఆదివారం నాడు కూడా సభను నిర్వహించాలని భావిస్తోంది. దీనిపై స్పందించిన హరీష్ రావు, ఆదివారం నాడు సభ పెట్టినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. తమకు కావాల్సింది కేవలం చర్చకు తగిన సమయం మాత్రమేనని, ప్రజల పక్షాన గళం వినిపించేందుకు తాము ఎప్పుడూ సిద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించి బ్జడెట్‌ను ఆమోదింపజేసుకోవాలని చూస్తోందని, దీనివల్ల ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుందని ఆయన విమర్శించారు.

## ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

**- భోజనం కోసం ఆగిన కారుపై దూసుకెళ్లిన కంటెయినర్**

**- ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే దుర్మరణం**

**మేడ్చెల్,మార్చి16( వెలుతురు):**

రోడ్డు పక్కన భోజనం కోసం కారు ఆపడమే వారి పాలిట శాపమైంది. కంటైనర్ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. ఓఆర్ఆర్ పక్కన కారు నిలిపి భోజనం చేస్తున్న సమయంలో వెనుక నుంచి కంటైనర్ ఢీ కొట్టడంతో.. కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతులను మౌలాలికి చెందిన మహ్మద్ యూసుఫ్ ఖాన్ (51), కాప్రా సాకేత్‌కు చెందిన హుస్సేన్ (53)గా గుర్తించారు. మద్యం మత్తులో కంటైనర్ నడిపిన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన శామీర్‌పేట సమీపంలో ఔటర్ రింగ్ రోడ్ పై జరిగింది. కారు ఆపి భోజనం చేస్తున్న వారిపై ఓ కంటైనర్ వేగంగా దూసుకెళ్లడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారం ప్రకారం, నగరంలోని మౌలాలి ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆడి కారులో ప్రయాణిస్తున్నారు. శామీర్‌పేట సమీపంలోని ఓర్ఆర్‌పై వారు కారును ఆపి పక్కనే నిలబడి భోజనం చేస్తున్నారు. ఈ సమయంలో వేగంగా వచ్చిన కంటైనర్ వారిపై దూసుకెళ్లింది. ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో శామీర్‌పేట పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. మృతుల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదానికి అతి వేగమే కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రేపు రాష్ట్రవ్యాప్తంగా 'ఫార్మర్ కిట్స్'

**- పంపిణీని ప్రారంభించనున్న మంత్రి తుమ్మల**

**- 61,125 మంది రైతులకు లబ్ది**

**- జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా కార్యక్రమం**



**హైదరాబాద్,మార్చి16( వెలుతురు):**

రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన రైతులకు 'ఫార్మర్ కిట్స్' పంపిణీ చేసే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర సచివాలయం నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 489 క్లస్టర్లలో ఈ పంపిణీ జరుగుతుంది. ప్రతి క్లస్టర్‌కు 125 మంది చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61,125 మంది రైతులకు ఈ కిట్లను అందజేయడం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, గుర్తింపు కోసం ఈ కిట్‌లో క్లాత్ బ్యాగ్, క్షేత్ర దర్శిని డైరీ, గుర్తింపు కార్డు, ప్రత్యేక క్యాలెండర్, టోపీ, పెన్ను మరియు చిన్న ప్యాకెట్ డైరీ వంటి వస్తువులు ఉంటాయి. సచివాలయంలో మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఆయా జిల్లాల్లోని రైతు వేదికలలో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రైతులకు ఈ కిట్లను పంపిణీ చేస్తారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్టాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం



శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం అరగంట ముందు విద్యార్థులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్థులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి దైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

# కరీంనగర్ ప్రజలకు గర్వకారణం బండి సంజయ్ కుమార్

**- బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపేల్లి పృథ్వీరాజ్ గౌడ్**

**కరీంనగర్ వెలుతురు మార్చి 16:**

బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర హోం శాఖ సహాయక మంత్రిగా దేశానికి ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తున్న నాయకుడనీ, . సాధారణ కుటుంబం నుంచి ఎదిగి ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేర్చడానికి నిరంతరం శ్రమిస్తున్న కర్తవ్యనిష్ఠ నాయకుడు బండి సంజయ్ కుమార్ అని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపేల్లి పృథ్వీరాజ్ గౌడ్అన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ విజయాన్ని సాధించిన సందర్బంగా మహాశక్తి అమ్మవారి ఆలయం నుంచి కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ఆశీర్వాద పాదయాత్ర చేయడం ఆయన భక్తి, పట్టుదల, ప్రజల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనన్నారు. ఉదయం 7 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు నిరంతరం పాదయాత్ర చేసి భక్తులతో, కార్యకర్తలతో కలిసి సాగిన ఈ యాత్ర అందరికీ ప్రేరణగా నిలిచిందన్నారు. పాదయాత్ర కష్టాన్ని భరించిన తరువాత కూడా మరుసటి రోజు ఉదయం హైదరాబాద్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ దొర మరణానికి సంతాపం తెలిపేందుకు హాజరవడం ఆయనలోని నాయకత్వశీ ప్రజల మీద ఉన్నా పట్టుదల చూపిస్తుందన్నారు.. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండేనాయకుడు. దేశాభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ. సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడంలో బండి సంజయ్ ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటారని తెలిపారు.దేశభక్తి, సేవాభావం, అభివృద్ధి అనే మూడు మూల సూత్రాలతో బీజేపీ పార్టీ దేశాన్ని ముందుకు తీసుకెళ్తోంది.ప్రజల కోసం కష్టపడే నాయకులు అరుదుగా కనిపించే ఈ రోజుల్లో బండి సంజయ్ కుమార్ ప్రజల కోసం నిరంతరం శ్రమించే ప్రజానాయకుడన్నారు. నిరుద్యోగుల గురించి. పేద.బడుగు. బలహీన వర్గాల కోసం నిత్యం తపిస్తు. పేద విద్యార్థుల కోసం కరీంనగర్ పార్లమెంట్ వ్యాప్తంగా



20000 వేల సైకిళ్ళ ను పంపిణీ చేశారని గుర్తు చేశారు. గ్రంధాలయలకు అవసరమాయ్యే మెటీరియళ్ళను ఇవ్వడం. నీరు లేని గ్రామాల్లో వేలది బోర్ లను వేయించి త్రాగునీరు ను అందించినారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తించి సమస్య పరిష్కారం అయ్యే వరకు కార్యకర్త కు అండ గా ఉండటం. ప్రతి గ్రామానికి డ్రైనేజ్ లు. సీసీ రోడ్డు లు ఇలా చెప్పుకుంటూ పోతే పార్లమెంట్ లో మార్క్ ను చూపించిన నాయకుడు అంటే సంజయ్ కుమార్ అని కొనియాడారు. బండి సంజయ్ కుమార్ నాయకత్వం కరీంనగర్‌కు గర్వకారణం మాత్రమే కాదు, తెలంగాణకు కూడా ఆదర్శంగా నీలుస్తుందన్నారు.ప్రజల సేవే ధర్మం అనే భావంతో ముందుకు సాగుతున్న బండి సంజయ్ ఇలాగే మరెన్నో సేవలు చేసి ప్రజల ఆశీర్వాదంతో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారెంటీ ల పేరిట ప్రజలను మోసం చేసింది

**- 6 గ్యారంటీలను అమలు చాతకాకపోతే**

**కాంగ్రెస్ సర్కార్ గద్దె దిగాలి...**

**- బీజేపీ మండల అధ్యక్షులు కుంట తిరుపతి...**

**కరీంనగర్ వెలుతురు మార్చి 16:**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని , కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీల గారడి ప్రజలందరికీ అర్థమైందని, 6 గ్యారంటీలు పెద్ద బోగస్ అని బిజెపి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రోజున బిజెపి కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారెంటీ ల పేరిట ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా మండిపడ్డారు. రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని



దౌర్భాగ్య పరిస్థితిల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు.. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500 , రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలోరూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండా పోయిందన్నారు.చేయూత " పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందని ఆయన మండిపడ్డారు. ఆరూగ్యారంటీలు చేతకాకపోతే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కోమటిరెడ్డి అంజన్ కుమార్ నునుగొండ మానస ప్రవీణ్ ఉప సర్పంచ్లు ఆరె నరేష్ గౌడ్ కట్ల వెంకటేష్ బిజెపి నాయకులు గుంజేటి శివకుమార్ కెశీచ శేఖర్ సోమిరెడ్డి సత్యనారాయణరెడ్డి జవ్వాజి రమేష్ వేముల అనిల్ కుమార్ సోమినేని కర్ణాకర్ పోర్తి అనిల్ కోప్పుల హరిప్రసాద్ ప్రదీప్ సురేష్ రవి తదితరులతోపాటు వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సిద్దిపేట జిల్లాలో వడగళ్ల వాన

**- తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన**

**హైదరాబాద్,మార్చి16( వెలుతురు):**

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం వడగళ్ల వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పలు గ్రామాలను వడగళ్ల వాన వణికించింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వడగళ్ల వర్షం కురిసింది. పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా జరాసంఘం, కోహిర్, న్యాల్కల్, రాయికోడ్ మండలాల్లో వర్షపు జల్లులు పడ్డాయి. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. మహారాష్ట్ర నుంచి కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు ద్రోణి కొనసాగుతుందని వివరించింది. అందువల్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సోమవారం నుంచి వచ్చే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, హైదరాబాద్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో సోమ, మంగళ, బుధవారాల్లో వర్షాలు విస్తారంగా కరుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలోనే సోమవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలం హంగర్గ గ్రామంలో వడగండ్ల వాన కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. మరోవైపు హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రాత్రి సమయంలో నగరంలోని పలు



ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇదిలా ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండు రోజుల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. అలాగే, కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్, రాయలసీమలోని నంద్యాల, కర్నూల్, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. మరోవైపు అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమలతోపాటు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో ఈ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

# పొట్టి శ్రీరాములు త్యాగం నేటి తరానికి స్ఫూర్తి

**- నివాళి అర్పించిన హోంమంత్రి అనిత**



**అనకాపల్లి, మార్చి16( వెలుతురు):**

మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని తెలిపారు. నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అనిత మాట్లాడుతూ.. 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుది శ్వాస విడిచారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని హోంమంత్రి కొనియాడారు. పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిలో అమరజీవి 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

# శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు

**- యాగప్రవేశంతో ప్రారంభం**




**నంద్యాల, మార్చి16( వెలుతురు):**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఆలయ యాగశాలలో అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలకు ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. నేటి సాయంత్రం స్వామి, అమ్మవారికి భృంగి వాహన సేవ ఘనంగా నిర్వహించనున్నారు. తర్వాత పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఉగాది మహోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ కారణంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. స్పర్శ దర్శనం, సాధారణ దర్శనంపై పరిమితులు విధించారు. ఆలయ క్యూలైన్లు కన్నడ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లమల అడవి మార్గాల ద్వారా పాదయాత్రగా వచ్చిన లక్షలాది కన్నడ భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పడుతోంది. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఉద్ధానం ప్రజలకు భారీ ఊరట

**శ్రీకాకుళం, మార్చి16( వెలుతురు):**

చాలా ఏళ్లుగా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత ప్రజలకు



ఒక గొప్ప శుభవార్త అందింది. పలాసలో ఉన్న కిడ్నీ రీసెర్చ్ సెంటర్ , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తొలిసారిగా ఒక కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చాలా విజయవంతంగా జరిగింది. ఈ ఆపరేషన్ ద్వారా సోంపేటకు చెందిన ఒక యువతికి కొత్త జీవితం దొరికింది. ఒక మారుమూల ప్రాంతంలో మెడికల్ కాలేజీ కూడా లేని చోట ఇలాంటి పెద్ద ఆపరేషన్ జరగడం ఆ ప్రాంత ప్రజలకు భారీ ఊరటగానే చెప్పవచ్చు. సోంపేటకు చెందిన సీహెచ్ హేమ శ్రీ అనే యువతి గత కొంత కాలంగా రెండు కిడ్నీలు పాడైపోయి చాలా ఇబ్బందులు పడుతోంది. ఆమె పరిస్థితి చూసి చలించిపోయిన తండ్రి మోహన్ రావు తన కిడ్నీని ఇచ్చేందుకు ముందుకొచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మొదలైన ఆపరేషన్ సుమారు మధ్యాహ్నం 3 గంటల వరకు అంటే నాలుగు నుంచి ఐదు గంటల పాటు సాగింది.. డాక్టర్లు చాలా కష్టపడి ఈ ఆపరేషన్ విజయవంతం చేశారు. ప్రస్తుతం హేమశ్రీ కిడ్నీ బాగానే పని చేస్తోందని, ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు. అయితే ఆపరేషన్ తర్వాత ఇచ్చే జాగ్రత్తల్లో భాగంగా మరో 15 రోజుల పాటు ఆమెకు వైద్యసేవలు అందిస్తామని డాక్టర్లు తెలిపారు. ఈ ఆపరేషన్ వెనుక ఒక పెద్ద డాక్టర్ల టీమ్ కృషి ఉంది. కేజీహెచ్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజు ఈ టీమ్‌కు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పలాస వంటి చిన్న ప్రాంతంలో ఇలాంటి ఆపరేషన్ చేయడం ఇదే మొదటిసారి అని గర్వంగా చెప్పారు. శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రికి చెందిన సీనియర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు కూడా ఈ టీమ్‌లో కీలక పాత్ర పోషించారు. వీరితోపాటు డాక్టర్లు పూర్ణచంద్ర, వివేకానంద, అశోక్‌వర్ధన్, జోగినాయుడు, స్థానిక వైద్యులు రాకేష్, జ్యోత్స్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ జే కిశోర్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు అనేవి ఒక పెద్ద సమస్యగా ఉన్నాయి. గతంలో ఇలాంటి ఆపరేషన్లు కావాలంటే విశాఖ, కర్నూలు, గుంటూరు వెళ్లాల్సి వచ్చేది. పలాసలో ఈ కిడ్నీ రీసెర్చ్ సెంటర్ రావడం వల్ల స్థానిక ప్రజలకు ఎంతో ?లు జరుగుతోంది. మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రభుత్వాసుపత్రిలో ఇలాంటి సదుపాయాలు ఉండటం గొప్ప విషయమని డాక్టర్ ఉమామహేశ్వరరావు కొనియాడారు. ఈ ఆసుపత్రి నిర్మాణం అభివృద్ధిపై నాయకులు స్పందించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ హయాంలో ఆసుపత్రి నిర్మిస్తే నేడు కూటమి ప్రభుత్వంలో కిడ్నీ మార్పిడి చికిత్సకు చర్యలు చేపట్టినట్టు స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దాతల సహాయంతో పది కొత్త డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేశామని వైద్య పరికరాల కోసం 9 కోట్లు రూపాయలు, పరిశోధనల కోసం 3 కోట్ల రూపాయలు కేటాయించినట్టు వెల్లడించారు.

# కామారెడ్డి మున్సిపాలిటీలో ఏసీబీ తనిఖీలు

- **అధికారులు, సిబ్బంది విధుల నిర్లక్ష్యం**
- **మున్సిపల్ ఆదాయానికి కోట్లలో గండి**
- **పెండింగులో ఇళ్ల పర్మిషన్ల దరఖాస్తులు**
- **169 పర్మిషన్ల కోసం దరఖాస్తులు కేవలం 18 దరఖాస్తుల క్లియరెన్స్**
- **గడువు దాటిన పర్మిషన్ ఇయ్యని అధికారులు**
- **సిబ్బంది గైరాజరైన వేతనాలు మొత్తం డ్రా చేసిన అధికారులు**
- **ఈ అవినీతి బాగోతంలో తలపాపం తిల పిడికెడు అనే సామెత లాగా అందరి ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు**
- **మున్సిపల్ అధికారుల తీరుపై ఉన్నతాధికారులకు నివేదిక**
- **తదుపరి చర్యలకు రంగం సిద్ధం**
- **10 గంటల పాటు నిరంతరం సోదాలు చేపట్టిన ఎసిబి అధికారులు**
- **మున్సిపల్ అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం అవినీతి గుట్టును రట్టు చేసిన ఎసిబి అధికారులు**
- **ప్రభుత్వానికి నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ అధికారులపై నివేదిక**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 16**

అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా మారిన కామారెడ్డి మున్సిపల్ అధికారుల తీరుపై బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పూర్తి ఆధారాలతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో సోమవారం ఏసీబీ అధికారులు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో దాడులు నిర్వహించి సోదాలు చేపట్టారు. ఏసీబీ అధికారులు రికార్డులను పరిశీలించగా విధులలో కావాలని నిర్లక్ష్యం వహించినట్లు వెల్లడైంది. అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మున్సిపల్ ఆదాయానికి కోట్ల రూపాయల గండి పడింది. 2025 బి2026 సంవత్సరంలో నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్మెంట్లు, భవన నిర్మాణాలు చేపట్టారని 47 దరఖాస్తులు మున్సిపల్ అధికారులకు బాధితులు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా 47 భవనాలు అపార్ట్మెంట్ లతో కలిపి నిర్మించిన అధికారులు మాత్రం చర్యలు తీసుకోలేదు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని 47 ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా భవనాలను నిర్మించారు. 400 కమర్షియల్ దుకాణాల వారు టాక్స్ చెల్లించాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యం వల్ల కోటి రూపాయల కు పైగా ఆదాయం మున్సిపల్ కు గండి పడింది. అధికారులు, సిబ్బంది మామూళ్లకు కక్కుర్తి పడి మున్సి పల్ కార్యాలయానికి రావలసిన కమర్షియల్ దుకాణాల ఆదాయం గండి పడింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి పన్ను ల అసెస్మెంట్లో సైతం అధికారులు సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతో మునిసిపలాదాయానికి గండి పడింది. దుకాణదారులు, భవన యజమాను లకు టాక్స్ తక్కువ చేస్తామని వారి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఎసిబి అధికారుల విచారణలో వెల్లడైంది. 12 లక్షల నలభై వేల రూపాయల ఫ్యూయల్ ఖర్చులు కు సంబంధించిన రికార్డులు లేవు. ఆ డబ్బులు మాత్రం డ్రా చేసి వాడేసుకున్నారు. ఏలాంటి రికార్డులు, వాటికి సంబంధించిన రిసిప్టులు లేకుండా బిల్లు డ్రా చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. మున్సిపల్ లో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విధులకు గైరాజర్ అయినా కూడా వారి వేతనాలు పూర్తిస్థాయిలో డ్రా చేశారు. డిసెంబర్ 2025 వరకు భవన నిర్మాణాల పర్మిషన్ కోసం 169 మంది దరఖాస్తు చేసుకున్నారు. అన్ని వివరాలతో దరఖాస్తు చేసిన వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించారు. కేవలం 18 దరఖాస్తులకు సంబంధించిన వాటి నీ మాత్రమే పరిశీలించారు. 25 రోజుల గడువు ముగిసిన కూడా ఫీల్డ్ విజిట్ చేయకుండా పర్మిషన్ దరఖాస్తులను పెండింగ్లో పెట్టారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సూపర్వైజర్లు, ఇబ్బంది నిర్లక్ష్యంతో పాటు కమిషనర్ పర్యవేక్షణ లోపం వల్లే పెద్ద మొత్తంలో దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. వీటన్నిటిని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, మునిసిపల్ కార్యా లయానికి వచ్చే ఆదాయాన్ని రాకుండా నిర్లక్ష్యం చేసినందుకు ప్రభుత్వానికి మునిసిపల్ అధికారుల పై సిబ్బందిపై నివేదిక అందిస్తామని ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. ఫిర్యాదుదారులు డబ్బులు ఇచ్చామని టౌన్ ప్లానింగ్ అధికారులపై సిబ్బందిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు చేశారు. బిల్లుల చెల్లింపుల్లో కూడా అవకతవకలు జరిస్తారని నాణ్యత లేకుండా నిర్మించిన వాటికి బిల్లులు చెల్లించి పర్సంటేజీలు తీసుకున్నట్లు ఏసీబీ అధికారులకు బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదును దృష్టిలో పెట్టుకొని ఏసీబీ అధికారులు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టినట్లు నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. తనిఖీల్లో ఏసీబీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు అక్రమాలకు పాల్పడితే టోల్ ఫ్రీ కి ఫోన్ చేయాలి

ఎవరైనా అధికారులు అక్రమాలకు పాల్పడితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 10 64 ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఏసీబీ అధికారులు తెలిపారు. ఏసీబీ అధికారుల వాట్సఅప్ నెంబర్ 944 044 6106 ను సంప్రదించాలని ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. పనుల కోసం డబ్బులు డిమాండ్ చేసే అధికారుల వివరాలను ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ కు కానీ వాట్సప్ నెంబర్కు గాని వివరాలు తెలిపినచో విచారణ జరిపి దాడులు నిర్వహిస్తామన్నారు. ఏ సి బి అధికారులకు ప్రజలు సమాచారం అందించి సహకరించాలని సూచించారు.

# సోఫాల తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

**- భారీగా నష్టం సంభవించినట్లు అనుమానం**

**హైదరాబాద్,మార్చి16( వెలుతురు):**

హైదరాబాద్ నగరంలోని ఫలక్‌నుమా ప్రాంతంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో భారీ నష్టం జరిగింది. ఈ అగ్నిప్రమాదంలో దుకాణాల్లో ఉన్న ఫర్నిచర్ వస్తువులు, సోఫాలు, ఇతర సామగ్రి దగ్ధమయ్యాయని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా అనే విషయంపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. ఫలక్‌నుమా ఫరూఖ్‌నగర్‌లోని బస్‌డిపో సమీపంలో ఉన్న సోఫాల తయారీ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం నెలకొంది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే ్ర÷ర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సోఫాల తయారీ షాపులో మొదలైన మంటలు వేగంగా వ్యాపించాయి. అక్కడ ఎక్కువగా ఫోమ్, చెక్క సామగ్రి, ఫర్నిచర్ వస్తువులు ఉండటంతో మంటలు వేగంగా విస్తరించాయి. సోఫాల తయారీ దుకాణంలో ప్రారంభమైన మంటలు పక్కనే ఉన్న ఫర్నిచర్ షాపు, ఇతర చిన్న దుకాణాలకు కూడా



వ్యాపించాయి. దీంతో అక్కడి వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. కొన్ని దుకాణాల నుంచి వస్తువులను బయటకు తీసి నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న వెంటనే ్ర÷ర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు స్థానికులు కూడా మంటలను ఆర్పేందుకు సహకరించారు. మంటలను నియంత్రించేందుకు ్ర÷ర్ సిబ్బంది ప్రయత్నించారు. ఫోమ్, చెక్క వంటి పదార్థాలు ఎక్కువగా ఉండటం వల్ల మంటలు పూర్తిగా అదుపులోకి రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# రుణమాఫీతోనే  తెలంగాణలోనే అప్పుల తక్కువ

**హైదరాబాద్, మార్చి16( వెలుతురు):**

ఏపీ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే తెలంగాణ రైతులకు తక్కువగా అప్పులు ఉన్నాయని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. 2025 డిసెంబరు నాటికి తెలంగాణ రైతుల అప్పు రూ.1.75 లక్షల కోట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రూ.2 లక్షల రుణమాఫీ వల్లే ఈ లబ్ధి చేకూరిందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. మరోవైపు, బహిరంగ మార్కెట్ రుణాల సేకరణలో తెలంగాణ రూ.69,300 కోట్లతో దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది.ఏపీ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే.. తెలంగాణలో రైతులకు రుణభారం తక్కువగా ఉందట. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి పార్లమెంట్‌లో వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లో రైతులకు ఉన్న అప్పుల మొత్తంపై తమిళనాడు ఎంపీ ఎ.రాజా లోక్‌సభలో ప్రశ్న అడిగారు. ఆ ప్రశ్నకు ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మంగళవారం (మార్చి 10) లిఖితపూర్వక సమాధానమిచ్చారు. 2025 డిసెంబరు 31 నాటికి తమిళనాడు అన్నదాతలపై రూ.5,06,290.45 కోట్లు, ఏపీ రైతులపై రూ.3,75,254.59 కోట్లు, కర్ణాటక రైతులపై రూ.2,10,244.47కోట్ల అప్పుల భారం ఉందని వెల్లడించారు. ఇదే సమయంలో తెలంగాణ అన్నదాతలపై మాత్రం రూ.1,75,960.56 కోట్ల అప్పు మాత్రమే ఉందని స్పష్టం చేశారు.ఇక బహిరంగ మార్కెట్ నుంచి రుణాల సేకరణలో తెలంగాణ ప్రభుత్వం మూడో స్థానంలో నిలిచిందని కేంద్రం స్పష్టం చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.69,300 కోట్ల అప్పు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి వెల్లడించారు. రాష్ట్రాల రుణాలపై మంగళవారం రాజ్యసభలో వైసీపీ సభ్యుడు గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. మహారాష్ట్ర రూ.99 వేల కోట్లు, తమిళనాడు రూ.95 వేల కోట్లు తర్వాత మార్కెట్




నుంచి అత్యధిక మొత్తం రుణాలు సేకరించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో రాజస్థాన్ రూ.60 వేల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ.56 వేల కోట్లు రుణాలు సేకరించినట్లు తెలిపారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో పలు విడతల్లో రుణామాఫీ చేసింది. దాదాపు 25 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశారు. అందుకు రూ.21 వేల కోట్లకుపైగా నిధులు విడుదల చేశారు. ఈ కారణంతోనే దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రైతులకు తక్కువ అప్పులున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అంటున్నారు. అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెబుతున్నారు.

# కొప్పోలి సమీపంలో రోడ్డు ప్రమాదం

**- కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొని  యువకుడు మృతి**

**కడప మార్చి16( వెలుతురు):**

వల్లూరు మండల పరిధిలోని కొప్పోలి బస్టాండ్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది..కడప తాడిపత్రి జాతీయ రహదారిలో కొప్పోలి బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతున్న ద్విచక్ర వాహనంను కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది..ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు, ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన యువకుడిని 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు..అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే అతను మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు..మృతుడు కొప్పోలి గ్రామానికి చెందిన బాలాజీ




26గా గుర్తించారు..విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి ప్రమాద స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు..అనంతరం కేసు నమోదు చేసి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై విచారణ చేపట్టారు..ఈ ఘటనతో కొప్పోలి గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది..యువకుడి మృతితో కుటుంబ సభ్యులు గ్రామస్తులు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు..

https://epaper.velthuru.com


వెలుతురు




# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్

## ఆస్కార్‌లు పండించిన మూవీ

## ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం




కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక



పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్హౌన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో వీరిద్దరిపైనా అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి? స్వార్థం తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.

## ఆస్కార్ అవార్డుల వేడుకల్లో అరుదైన సంఘటన

# ఆస్కార్ అవార్డును సమానంగా గెలుచుకున్న రెండు సినిమాలు



అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ చోటు చేసుకుంది. దాదాపు 14 ఏళ్ల తర్వాత ఒకే విభాగంలో రెండు సినిమాలు సమానంగా నిలిచి ఆస్కార్ అవార్డును గెలుచుకున్నాయి. దీంతో డాల్బీ థియేటర్‌లో జరిగిన వేడుకలో ఈ సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం' కేటగిరీలో 'ది సింగర్స్' మరియు 'టు పీపుల్ ఎక్స్చేంజ్ సలైవా' చిత్రాలు సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. ఈ అవార్డును ప్రకటించడానికి ప్రజెంటర్ కుమాయిల్ నంజియాని స్టేజ్‌పైకి వచ్చారు. అయితే ఎన్వలప్ తెరిచిన తర్వాత కొద్దిసేపు ఏమీ చెప్పకుండా ఉండడంతో అక్కడున్న వారందరూ ఆశ్చర్యపోయారు. కొద్దిసేపటి తర్వాత ఆయన ఈ కేటగిరీ టై అయిందని, ఇద్దరు విజేతలు అవార్డును గెలుచుకున్నారని ప్రకటించారు. దీంతో డాల్బీ థియేటర్ మొత్తం చప్పట్లతో మార్మోగిపోయింది. ఆస్కార్ చరిత్రలో ఇలా ఒకే విభాగంలో ఇద్దరు విజేతలు రావడం ఇది ఏడోసారి కావడం విశేషం. అంతేకాకుండా 2012 తర్వాత మళ్లీ ఈ తరహా టై నమోదు కావడం ఇదే మొదటిసారి. అవార్డు ప్రకటించిన తర్వాత కుమాయిల్ నంజియాని సరదాగా స్పందిస్తూ, షార్ట్ ఫిలిం అవార్డు ఇవ్వడానికి ఇప్పుడు రెట్టింపు సమయం పడుతుంది అని చెప్పడంతో అక్కడ నవ్వులు పూశాయి.

ఆస్కార్ చరిత్రలో టై అయిన సందర్భాలు

1932 ఉత్తమ నటుడు (వాలెస్ బీరీ, ఫ్రెడ్రిక్ మార్చ్)

1949 బెస్ట్ డాక్యుమెంటరీ (ఏ ఛాన్స్ టు లివ్, సో మచ్ ఫర్ సో లిటిల్)

1968 ఉత్తమ నటి (కేథరిన్ హెప్బర్న్, బార్బరా స్ట్రీసాండ్)

1986 బెస్ట్ ఫీచర్ డాక్యుమెంటరీ (ఆర్టీ షా: టైమ్ ఈజ్ ఆల్ యూ హావ్ గాట్, డౌన్ అండ్ అవుట్ ఇన్ అమెరికా)

1994 బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం (ఫ్రాంక్ కాఫ్కాస్ ఇట్స్ ఏ వండర్ ఫుల్ లైఫ్, ట్రెవర్)

2012 ఉత్తమ సౌండ్ ఎడిటింగ్ (స్కైఫాల్, జీరో డార్క్ థర్టీ)

2026 బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం (ది సింగర్స్, టు పీపుల్ ఎక్స్చేంజ్ సలైవా)

మొత్తానికి ఆస్కార్ 2026 వేడుకల్లో జరిగిన ఈ అరుదైన సంఘటన ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చింది. ఒకే కేటగిరీలో రెండు సినిమాలు విజేతలుగా నిలవడం సినీ ప్రపంచంలో అరుదైన ఘట్టంగా నిలిచింది.




# ఆస్కార్‌లో ధర్మేంద్ర, కోటలకు నివాళి

అద్భుతమైన నటనతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. గతేడాదిలో తుదిశ్వాస విడిచిన నటీనటులకు ఆస్కార్ నివాళులర్పించింది. లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ప్రపంచవ్యాప్తంగా సినీరంగం కోసం కృషి చేసిన గొప్ప కళాకారులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో పాటు భారతీయ సినిమా నుంచి ధర్మేంద్ర, మనోజ్ కుమార్, బి.సరోజాదేవి, కోట శ్రీనివాసరావు వంటి దిగ్గజాల పేర్లను అకాడమీ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచింది. ఆస్కార్ వేడుక ప్రారంభంలో గతేడాది మరణించిన హాలీవుడ్ ప్రముఖులకు నివాళులర్పిస్తూ వీడియోను ప్రదర్శించారు. వారిని స్మరించుకుంటూ వారితో ఉన్న జ్ఞాపకాల గురించి కొందరు వేదికపై మాట్లాడారు. అయితే, ఆ వీడియోలో ధర్మేంద్రను చూపించకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తంచేస్తూ ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. సమయాభావం వల్ల వీడియోలో కొందరినే చూపారని.. ఆ తర్వాత అందరి పేర్లను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారని హాలీవుడ్ మీడియా పేర్కొంది. 89 ఏళ్ల వయసులో గతేడాది నవంబర్ 24న ధర్మేంద్ర తుదిశ్వాస విడిచారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్రం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక 40 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన కోట శ్రీనివాసరావు గతేడాది జులై 13న మరణించిన విషయం తెలిసిందే.

# ఆస్కార్‌లో మెరిసిన ఈషా అంబానీ



సినీ రంగ ప్రతిష్ఠాత్మక వేడుక 'ఆస్కార్ 2026' అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయ ఈషా అంబానీ సందడి చేశారు. వింటేజ్ వాలెంటినో గౌన్‌లో రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన భర్త ఆనంద్ పిరమాల్‌తో కలిసి ఈషా అంబానీ ఆస్కార్ వేడుకకు హాజరయ్యారు. ఈషా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఈవెంట్‌కు ముందు ఈషా అంబానీ అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ మ్యూజియంతో నీతా ముకేశ్ అంబానీ కల్చర్ సెంటర్ కలిసి పనిచేసే అంశాన్ని ఆమె చర్చించినట్లు సమాచారం. భారతీయ సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ప్రతిబింబించడంతో పాటు ఇండియన్ సినిమాకు మరింత గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈషా అంబానీ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆస్కార్ అవార్డుల కార్యక్రమంలో ఈషా పాల్గొనడం ఇదే తొలిసారి. ఆ మధ్య ఈమె మెట్ గాలాలో సందడి చేసిన సంగతి తెలిసిందే

# టిక్కెట్ రేట్లపై పవన్ కామెంట్స్

## 18శాతం ప్రభుత్వానికే పోతుంది



ఉస్తాద్ భగత్ సింగ్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో, పవన్ కళ్యాణ్ టికెట్ రేట్ల పెంపుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'సినిమాని తెలుగు ప్రేక్షకుల నుంచి గానీ, భారతదేశం నుంచి గానీ దూరం చేయలేము. ఎంటర్‌టైనెంట్ ఈజ్ ద సోల్ ఆఫ్ దిస్ నేషన్. అది మన సంస్కృతులకు మూలం. అందుకని ఈ సినిమాని మన జీవితాల్లో నుంచి తీసేయలేము. అలాగే, నాకు ఎప్పుడూ ఏ హీరో విజయం మీద ఇన్సెక్యూరిటీ ఉండదు. అందరూ బాగుండాలని కోరుకుంటాను.సినిమా ఈజ్ నాట్ ఏ కంపల్సరీ. ఏమన్నా గన్ పాయింట్‌లో పెట్టి మీరు చూడాలి అనుకోము కదా. మనకు ఛాయిస్ ఉంది, ఈ రోజున అమెజాన్ కావచ్చు, మల్టిపుల్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్స్ ఉన్నాయి. ఫస్ట్ డే వెళ్లి చూడాలనుకోవడంలో, వీళ్లు ఇంత ఖర్చు పెట్టి ఉంటారు కాబట్టి అడుగుతుంటారు. నా సినిమాలకి నేను ఇంకా తక్కువ రేట్లు ఇచ్చుకున్నాను, కానీ మిగతా హీరోల సినిమాలకి నేను ఎక్కువ రేట్లు ఇప్పించాను. టికెట్ రేట్లు పెంచమని నా దగ్గరికి వస్తారు. అసలు నాకు సంబంధం లేదు. నేను ఏదైనా ఉంటే ఒకటే అడుగుతాను.. ఆంధ్రప్రదేశ్‌కి ఏదైనా సినిమాలు వచ్చి మిగతా హీరోలు, నిర్మాతలు వచ్చినప్పుడు నేను ఒకటే అడుగుతాను: 'మీరు ఎవ్వరినీ దేహీ అనకండి'. దయచేసి మీరు దేహీ అనద్దు. మీరు ఎంత కష్టపడి తీస్తారో నాకు తెలుసు. పైగా మీరు పెంచిన ప్రతి రూపాయిలో 18శాతం జీఎస్టీకి వెళ్తది. వదిలేస్తే ఎవరో బ్లాక్‌లో టికెట్లు అమ్ముకొని మళ్ళీ అది క్యాష్‌గా వెళ్ళిపోద్ది. అది గవర్నమెంట్‌కి రెవెన్యూ కాదు, ఎవరికీ కాదు. దీన్ని బేస్ చేసుకొని.. నేను ఆంధ్రప్రదేశ్‌కి, ప్రత్యేకించి అది ఎన్డీఏ ప్రభుత్వం కాబట్టి నేను మనస్ఫూర్తిగా, ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ హీరో.. అది 'పుష్ప' కావచ్చు, లేదంటే మన జూనియర్ ఎన్టీఆర్ గారు కావచ్చు, మహేష్ గారిది కావచ్చు (మహేష్ గారి సినిమా రిలీజ్ అయిందో లేదో తెలియదు కానీ నాకు ఈ మధ్య కాలంలో), ఏ సినిమా వచ్చినా గానీ, ఇంక్లూడింగ్ 'కల్కి' ప్రభాస్ గారు కావచ్చు, ఇంక్లూడింగ్ మన 'కాంతార' కూడా. కర్ణాటకలో తెలుగు సినిమా పోస్టర్లు కూడా పడకూడదు అని అన్నా గానీ, నేను 'కాంతార'కి ఆ వివక్ష చూపించలేదు. అసలు మనది భారతదేశపు సినిమా, ఇది ఎక్కడైనా ఆడాలి. ఇది మన ఒక్కరిది కాదు, మనందరం బాగుండాలని నేను కోరుకుంటాను' అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

# ఉస్తాద్‌లో..తొలిప్రేమనాటి పాట రీమిక్స్

పవన్ కళ్యాణ్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ మూవీ తొలిప్రేమ. ఈ సినిమాలోని ప్రతీ సీన్ కూడా మూవీ లవర్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక పాటలైతే సూపర్ హిట్ ఆల్బమ్స్‌లో ఒకటిగా నిలిచిపోతాయి. ఇప్పటికీ మ్యూజిక్ లవర్స్ ఈ సాంగ్స్‌ను చాలా ఫ్రెష్‌గా తెగ ఎంజాయ్ చేస్తుంటారు. పవన్ కళ్యాణ్ టైటిల్ రోల్‌లో నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మార్చి 19న ఉగాది కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని తెలిసిందే. ఉస్తాద్ భగత్ సింగ్‌లో మళ్లీ తొలి ప్రేమలోని ఈ మనసే సాంగ్‌ను రీక్రియేట్ చేసినట్టు పవన్ కల్యాణ్ అభిమానులకు సర్‌ప్రైజ్ అప్‌డేట్ అందించాడు. ఈ సాంగ్ పవన్ కల్యాణ్, శ్రీలీలపై ఉండబోతుండగా.. అభిమానులు, మూవీ లవర్స్‌ను ఎక్షయిటింగ్‌కు లోను చేస్తుంది ఉస్తాద్ భగత్ సింగ్‌గా మాస్ అప్పీల్‌లో కనిపించబోయే పవన్ కల్యాణ్.. మరోసారి తొలిప్రేమలో లవర్‌బాయ్‌లా ఎలా కనిపిస్తాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు అభిమానులు. ఇక రీక్రియేట్ చేయబోతున్న పాటలో శ్రీలీల తొలిప్రేమ హీరోయిన్ కీర్తిరెడ్డిని మరిచిపోయేలా చేస్తుందో లేదో చూడాలి.టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రంలో రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. పార్థీబన్ విలన్‌గా నటిస్తుండగా.. గౌతమి, కేఎస్ రవికుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి దేవీ శ్రీ ప్రసాద్ పాటలు




కంపోజ్ చేస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వర్క్ ఎస్ థమన్ చేస్తున్నాడు.

# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ...మాతృభూమిగా మార్పు



బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. తాజాగా మాతృభూమి పేరుతో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ మేరకు కొత్త పేరుతో ఉన్న పోస్టర్‌ను సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం.

ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. గతేడాది డిసెంబరులో సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. అయితే, నాడు దీనిపై చైనా అధికారిక మీడియా అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరు పారేసుకుంది.

ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. ఈ పరిణామాల వేళ తాజాగా సినిమా పేరును మార్చడం గమనార్హం. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. ఇప్పుడు పేరు మార్పుతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం.

## ప్రాణాలు తీసిన చేపల వేట

**- మూసీలో మునిగి ముగ్గురు యువకులు మృతి**

**హైదరాబాద్, మార్చి16( వెలుతురు):**

చేపల వేటకు వెళ్లి.. ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటన గండిపేట జలాశయం దిగువున ఉన్న మూసి నది పరివాహక ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు, రెస్క్యూ టీం నదిలో గాలించి వారి మృతదేహాలను సోమవారం ఉదయం ఒడ్డుకు తీసుకువచ్చారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని ఇబ్రహీంబాగ్‌కు చెందిన కార్తీక్ (25), గోవర్ధన్ (23), వెంకటేష్ (25)లు ఆదివారం మూసి నది పరివాహక ప్రాంతంలో చేపల వేటకు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో.. వారు నదిలో మునిగిపోయారు. ఈ విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అలాగే రెస్క్యూ టీమ్‌ను సైతం అక్కడికి రప్పించారు. సాయంత్రం నుంచి వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ముగ్గురు ఒకే కాలనీ వాసులు కావడంతోపాటు స్నేహితులని మృతుల బంధువులు తెలిపారు. మృతుల కుటుంబాలు గాంధీ ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరు అవుతున్నారు.

## భారీగా పెరిగిన ముడి చమురు ధరలు




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16( వెలుతురు):**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇంధన రవాణాకు అంతరాయం కలుగుతున్న కారణంగా ముడిచమురు ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికాలు దాడులు కొనసాగించడం తో ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ చమురు ధరలు మరోసారి 100 డాలర్లను దాటాయి. బ్యారెల్ ధర 106 డాలర్లకు చేరుకోగా,ధర సుమారు 2.6 శాతం పెరిగి 101 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇరాన్‌పై దాడులు ప్రారంభమైన తర్వాత చమురు మార్కెట్లలో గణనీయమైన పెరుగుదల నమోదై, ధరలు దాదాపు 40 శాతం వరకు పెరిగి 2022 తర్వాతి గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇంధన రవాణా భద్రతను కాపాడేందుకు ప్రపంచ దేశాలు కలసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ దేశాలతో చర్చలు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం 9:43 గంటల సమయానికి 330 పాయింట్లు పెరిగి 74,894 వద్ద ఉండగా, 50 106 పాయింట్లు లాభపడి 23,257 వద్ద ట్రేడవుతోంది. గత వారం భారీ పతనం తర్వాత కనిష్ఠ స్థాయిల వద్ద మదుపర్లు కొనుగోళ్లు ప్రారంభించడంతో మార్కెట్లు కొంత కోలుకున్నాయి. షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

## కటక్ ఆస్పత్రిలో దారుణం

**- ఐసియులో చెలరేగిన మంటలు**

**- పదిమంది రోగుల దుర్మరణం**




**భువనేశ్వర్,ఫిబ్రవరి 16( వెలుతురు):**

ఒడిషాలోని కటక్ ఆస్పత్రి ఐసీయూలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకువెళ్లే క్రమంలో పలువురు సిబ్బందికి కూడా కాలిన గాయాలయ్యాయి. ఒడిశాలోని కటక్ సిటీ లోగల ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కటక్‌లోని ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ట్రామా కేర్ విభాగం ఐసీయూలో ఆదివారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది రోగులు దుర్మరణం పాలయ్యారు. మరో 11 మందికి గాయాలయ్యాయి. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు సీఎం ప్రకటించారు. అదేవిధంగా ఈ అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ తెల్లవారుజామున 2.30 నుంచి 3.00 గంటల మధ్య సమయంలో ప్రమాదం జరిగిందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. మంటలు చెలరేగగానే తాము రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఘటన సమయంలో ఐసీయూలో ఆ పక్కన ఉన్న వార్డులో మొత్తం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నారని, వారిని తరలిస్తుండగా అప్పటికే ఏడుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని, మరో ముగ్గురు తరలించే క్రమంలో మృతిచెందారిని ఐసీయూ సిబ్బంది వెల్లడించారు. ఐసీయూ నుంచి రోగులను తరలించే క్రమంలో సిబ్బందిలో కూడా 11 మంది గాయపడ్డారని తెలిపారు.

## పీక్ష హాలులో పాము ప్రత్యక్షం

**- కంగారుతో విద్యార్థుల పరుగు**

**కడప,మార్చి16( వెలుతురు):**


కడప జిల్లా బి.కోడూరులోని పదో తరగతి పరీక్ష కేంద్రంలోకి పాము రావడం కలకలం రేపింది. పామును చూసిన విద్యార్థులు ఒక్కసారిగా పరుగులు పెట్టారు. వెంటనే అక్కడి సిబ్బంది పామును చంపి బయటపడేయడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. ఉదయమే పరీక్షకు హాజరైన విద్యార్థులు తమకు కేటాయించిన రూమ్‌లోకి ఎంటర్ అయ్యారు. అక్కడ లోపల ఉన్న పామును చూసి అరుస్తూ విద్యార్థులు బయటకు పరుగులు తీసారు. విషయం తెలిసిన అధికారులు వెంటనే పామును పట్టుకునే ప్రయత్నం చేశారు. పామును పట్టుకుని తరలించడంతో ఊపిరి పీల్చుకున్నారు. చివరకు ప్రశాంతంగా పరీక్షహాల్లోకి ఎంటర్ అయ్యారు.

## హైదరాబాద్ నార్సింగ్‌లో దారుణం

**- ఆరేళ బాలికపై కామాంధుడి అత్యాచారం..హత్య**

**హైదరాబాద్,మార్చి16( వెలుతురు):**

హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో దారుణం చోటుచేసుకుంది. ఓ కామాంధుడు.. ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేశాడు. చాక్లెట్ ఇప్పిస్తానంటూ బాలికను నమ్మించి అత్యాచారం చేసి ప్రాణాలు తీశాడు. చిన్నారి ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో రాత్రి 10 గంటలకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో బాలికను కామాంధుడు తీసుకెళ్తున్న దృశ్యాలను గుర్తించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుండెల్ని పిండేసే ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మానవత్వం అనే విషయాన్ని మంట కలుపుతూ కేవలం ఆరేళ్ల వయసున్న ఓ చిన్నారిపై అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. సమాచారం మేరకు నార్సింగిలో నివసించే ఆరేళ్ల బాలిక ఆదివారం సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటూ ఉంది. అయితే ఉనట్లుంది కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిన్నారి అదృశ్యంపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాధితురాలి ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ




కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఒక వ్యక్తి బాలికకు చాక్లెట్ ఇప్పిస్తానని నమ్మించి, తన వెంట తీసుకువెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. ఈ ఆధారాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి, కొద్దిసేపటికే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన దారుణానికి పాల్పడినట్లు అంగీకరించాడు. బాలికపై లైంగిక దాడికి పాల్పడి, ఆపై ఎక్కడ దొరికిపోతానో అన్న భయంతో ఆమెను దారుణంగా హత్య చేసినట్లు తెలిపాడు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో నిందితుడు చూపిన ప్రాంతంలో పోలీసులు బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఉన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వేగంగా విచారణ చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. అయితే బాలిక మృతితో కుటుంబం కన్నీరుమున్నీరయ్యింది.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో వృద్ధురాలు

**- నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ ఫోటోలతో మోసం**

**- ఏకంగా రూ. 87.96 లక్షలు కొట్టేసిన మోసగాళ్లు**

**హైదరాబాద్,మార్చి16( వెలుతురు):**

సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులతో ప్రజల వద్ద నుండి డబ్బులు లాగేస్తున్నారు. తాజాగా దేశ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫోటోలు, వీడియోలనే వాడుకుంటూ కేటుగాళ్లు రెచ్చిపోయారు. డీప్ ఫేక్ సాంకేతికతతో సృష్టించిన నకిలీ వీడియోను చూసి నిజమని నమ్మిన ఓ వృద్ధురాలు ఏకంగా రూ. 87.96 లక్షలు పోగొట్టుకున్న ఘటన మల్కాజిగిరిలో వెలుగుచూసింది. అసలేం జరిగిందన్న విషయానికి వెళితే.. బాధిత వృద్ధురాలు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తుండగా, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ స్టాక్ మార్కెట్ పెట్టుబడుల గురించి వివరిస్తున్నట్లు ఉన్న ఒక వీడియో ఆమె కంటపడింది. అది ఏఐతో సృష్టించిన నకిలీ వీడియో అని తెలియని ఆమె, సాక్షాత్తు మంత్రి గారే చెబుతున్నారు కదా అని నమ్మి ఆ వీడియో లింక్‌ను క్లిక్ చేశారు. లింక్ క్లిక్ చేసిన వెంటనే సైబర్ కేటుగాళ్లు రంగంలోకి దిగారు. బాధితురాలికి వాట్సాప్ కాల్స్ చేసి తాము పెద్ద ట్రేడింగ్ సంస్థ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో 'ట్రేడ్ యాప్' అనే ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మించారు. ఇందుకోసం ఆమె ఐడీ ప్రూఫ్స్, బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకుని, ఒక యూజర్ ఐడీ, పాస్వర్డ్ క్రియేట్ చేసి



ఇచ్చారు. ఇక అంతే వారి అసలైన ప్లాన్ అమలు చేశారు. మొదట నమ్మకం కలిగించడానికి కేవలం రూ. 60 వేలు ఇన్వెస్ట్ చేయించారు. ఆ తర్వాత లాభాలు వస్తున్నట్లు నకిలీ గ్రాఫిక్స్ తో స్క్రీన్ పై చూపించి.. దఫదఫాలుగా మొత్తం రూ. 87.96 లక్షలు డిపాజిట్ చేయించుకున్నారు. తన అకౌంట్‌లో భారీగా డబ్బు కనిపిస్తుండటంతో, బాధితురాలు ఆ మొత్తాన్ని విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించారు. అయితే సాంకేతిక కారణాలు చెప్తూ కేటుగాళ్లు ఆమెను అడ్డుకున్నారు. ఎంత ప్రయత్నించినా డబ్బు చేతికి రాకపోవడంతో, తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఇక బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఆ డబ్బు ఏ అకౌంట్ల లోకి వెళ్లిందో దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి అనుమానాస్పద లింక్స్ లేదా కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు

**- తైవాన్ దిశగా యుద్ధనౌకలు, విమానాల మొహరింపు**



**తైపీ,ఫిబ్రవరి 16( వెలుతురు):**

గల్ఫ్ యుద్ధంతో అంతా అటువైపు దృష్టి పెట్టగా చైనా మరోమారు తైవాన్‌పై దృష్టి సారించింది. గత రెండు వారాలుగా కొంత నిశ్శబ్దంగా ఉన్న చైనా సైన్యం.. మళ్ళీ తైవాన్ సరిహద్దుల్లో తన ప్రాబల్యాన్ని చాటుకోవడం మొదలుపెట్టింది. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత 24 గంటల్లో భారీ సంఖ్యలో , నౌకలు చైనా యుద్ధ విమానాలు తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. కాగా, ఫిబ్రవరి 27 నుండి మార్చి 13 వరకు తైవాన్ సరిహద్దుల్లోకి చైనా యుద్ధ విమానాల రాక గణనీయంగా తగ్గింది. సాధారణంగా ప్రతిరోజూ పదుల సంఖ్యలో విమానాలను పంపే చైనా, ఈ 16 రోజుల కాలంలో కేవలం 7 విమానాలను మాత్రమే పంపింది. అయితే, ఈ ఆకస్మిక విరామానికి కారణమేంటో రక్షణ నిపుణులకు సైతం అంతుచిక్కలేదు. కానీ, ఆదివారంనుండి చైనా మళ్ళీ తన దూకుడును పెంచింది. తైవాన్ చుట్టూ సుమారు 26 చైనా సైనిక విమానాలను గుర్తించారు. వీటిలో 16 విమానాలు తైవాన్ నైరుతి ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ లోకి ప్రవేశించాయి. విమానాలతో పాటు 7 చైనా యుద్ధ నౌకలు కూడా తైవాన్ సముద్ర తీరానికి సమీపంలో చక్కర్లు కొడుతున్నాయి. ఫిబ్రవరి 25న 30 విమానాలు వచ్చిన తర్వాత, మళ్ళీ ఈ స్థాయిలో విమానాలు రావడం ఇదే తొలిసారి. ఇలాఉండగా, మార్చి 31న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఇక, చైనా విమానాలు లేని సమయంలో కూడా వారి యుద్ధ నౌకలు సముద్రంలోనే ఉన్నాయని తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ స్పష్టం చేశారు. చైనా నుండి ముప్పు ఏమాత్రం తగ్గలేదని.. తాము నిరంతరం అప్రమత్తంగానే ఉన్నామని ఆయన పేర్కొన్నారు.



## హార్మ్యాజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు

**- ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన ఆస్ట్రేలియా**

**- సంయమనం పాటించాలన్న జపాన్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16( వెలుతురు):**

హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను మిత్ర దేశాలు తిరస్కరించాయి. ప్రస్తుతానికి తమకు ఆ ఆలోచన లేదని తేల్చి చెప్పాయి. ట్రంప్ అభ్యర్థనను ఆస్ట్రేలియా తోసి పుచ్చింది. తాము యుద్ధ నౌకలను పంపబోమని స్పష్టం చేసింది. 'ఆ జలసంధి ఎంత కీలకమో మాకు తెలుసు. కానీ అక్కడకు మేము యుద్ధ నౌకలను పంపబోము. అసలు యుద్ధ నౌకల కోసం మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. మేము ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు' అని ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ చెప్పారు. ట్రంప్ అభ్యర్థనపై జపాన్ ఆచితూచి స్పందించింది. ఈ విషయంలో సంయమనం అవసరమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము మేరిటైమ్ చర్యల గురించి ఆలోచించట్లేదని పేర్కొంది. ఇతర ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించినట్టు తెలిపింది. అమెరికాతో మరిన్ని చర్చల తరువాత ఈ విషయంలో ఒక



నిర్ణయానికి వస్తామని దక్షిణ కొరియా పేర్కొంది. సమగ్ర సమీక్ష తరువాత ఈ విషయంలో ముందడుగు వేస్తామని వెల్లడించింది. బ్రిటన్ కూడా ఈ విషయమై ఆచితూచి స్పందించింది. యుద్ధ నౌకలను పంపించే విషయంలో ట్రంప్‌తో చర్చిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చించినట్టు తెలిపారు. సోమవారం జరగనున్న సమావేశంలో మరోసారి ఈ విషయమై చర్చిస్తామని అన్నారు.హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపించాలని పలు దేశాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం అభ్యర్థించిన విషయం తెలిసిందే. తమ పరిధిలోని ప్రాంతాన్ని ఆయా దేశాలు రక్షించుకోవాలని అన్నారు. ఇంధన అవసరాల కోసం హోర్ముజ్ జలసంధిపై అమెరికా అంతగా ఆధారపడలేదని అన్నారు. ఇతర దేశాలకే ఆ అవసరం ఎక్కువని కామెంట్ చేశారు. ఈ సందర్భంగా చైనా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. చైనా దిగుమతుల్లో అధిక శాతం హోర్ముజ్ మీదుగానే వెళుతున్నాయని అన్నారు. అయితే, హోర్ముజ్ జలసంధిని తెరిపించే ప్రయత్నాల్లో చైనా భాగం అవుతుందా? లేదా? అనే విషయంపై ఆయన స్పందించేందుకు నిరాకరించారు.

## అమరావతిలో హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం

**- స్టీల్ డయాగ్రిడ్ పనులను ప్రారంభించిన మంత్రి నారాయణ**

**అమరావతి,మార్చి16( వెలుతురు):**

రైతులకు ఇచ్చిన మాట ప్రకారమే రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలో హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం చోటు చేసుకుంది. టవర్ -1కు మొదటి స్టీల్ డయాగ్రిడ్‌ను అమర్చే పనులను మంత్రి నారాయణ



ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతిలో జీఏడీ, హెచ్‌ఓడీలకు మొత్తం 5 టవర్లు డయాగ్రిడ్ టెక్నాలజీతో నిర్మిస్తున్నామని తెలిపారు. జీఏడీ టవర్ మొత్తం 47 అంతస్తులతో మిగిలిన టవర్లు 40 అంతస్తులతో నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. మొత్తం 53 లక్షల చదరపు అడుగు బిల్ట్ ఏరియాతో ఈ ఐదు టవర్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. అధికార యంత్రాంగం మొత్తం ఒకేచోట ఉండేలా ఈ టవర్ల నిర్మాణం ఎ÷-లాన్ చేశామన్నారు. ప్రజలకు ఏ అవసరం ఉన్నా ఒకే చోట అన్ని కార్యాలయాలు ఉండేలా డిజైన్ చేసినట్లు పేర్కొన్నారు. 2028 అక్టోబర్ నాటికి అన్ని టవర్ల నిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణం దాదాపుగా పూర్తి కావచ్చిందని తెలిపారు. ట్రంక్ రోడ్లు, లేఅవుట్ రోడ్లతోపాటు ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు సైతం ప్రారంభమయ్యాయన్నారు. రాజధాని అమరావతిలో డయాగ్రిడ్ విధానంలో ఐదు ఐకానిక్ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com